ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

Reed. No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 192

మంగళవారం 15-10-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

301574

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో క్రొత్త మార్పులు గమనించారా? మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, విశేషాలు ఎన్నో ఉన్నాయి !! తప్పకుండా వెంటనే చదవండి.

రాష్ట్ర వ్యవసాయరంగంలో అసంతృప్తికర పరిస్థితి

మద్రాస్ పంజాబ్‌లతో పోలిస్తే చాలా వెనుకబడినట్లు ముఖ్యమంత్రి విమర్శ

తెలంగాణా పంచాయతీ అధికారుల సభకు ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 14 :

లక్షలకొద్దీ ఎకరాలను కొత్తగా సాగులోకి తెచ్చినప్పటికి రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి పంజాబు, మద్రాసు మొదలైన రాష్ట్రాలలోలాగా, చేసినపనికి దీటుగా అభివృద్ధిచెందక పోతున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసంతృప్తిని అభివ్యక్తంచేశారు.

ఇట్లానే విద్యారంగంలోగూడా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకన్నా వెనుకబడివున్నదని అఖిల భారత ప్రాతిపదికను నవరించబడిన సరాసరికన్నా, 2 శాతం తక్కువగా వున్నదని రాష్ట్రంలో 100 కి 22 మంది మాత్రమే చదువను వ్రాయను నేర్చినవారు వున్నారనుకోవడం— అది ఒక గొప్పగాని, ప్రతిష్ఠగాని కాదని ముఖ్యమంత్రి అన్నారు.

గ్రామాలలో ప్రజలకు రోజుకు తలసరి ఆదాయం 5-6 అణాలకు మించివుండడంలేదని, పంచాయతీరాజ్యం అమలుజరుగుతున్న ప్రాంతాలలోనైనా ఈ ప్రజలకు ఆదాయం పెరిగేట్లు చూడవలసిన బాధ్యత అందరిమీద వున్నదని కూడా ముఖ్యమంత్రి విశదం చేశారు.

నేడు జాలిపోలులో ప్రాంతీయ పంచాయతీ జే నిర్వాహకుల మహాసభకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంచేశారు. ఈ సభకు తెలంగాణాలోని 9 జిల్లాలనుండి 172 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రభుత్వశాఖల ప్రతినిధులుగూడా ఈసభకు హాజరైనారు. ఈ సందర్భంలో జరిగిన నాల్గు సంవత్సరాలలోని పంచాయతీరాజ్యంలో సాగించబడిన కార్యకలాపాలను ముఖ్యమంత్రి సమీక్షచేశారు. తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ అధికార వికేంద్రీకరణలో ప్రయోగం మొదటిసారి అమలులోకి వచ్చిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలు గూడా తగిన భూమికను నిర్వహించవలసివున్న అగత్యాన్ని పురస్కరించుకొని ఈ పద్ధతిని అమలుపరచడం జరిగిందని ఆయన చెప్పారు.

"ప్రజాస్వామ్యం అన్నది మంత్రులు ఒక్కరికోసమేకాదు. చదువుకున్నవారి ఒక్కరికోసమేకాదు. అది సామాన్య ప్రజలందరికోసమూ ముఖ్యంగా ఉద్దేశించబడింది" అన్నారు.

ఇప్పుడు ఈ ప్రయోగం జయప్రదం కావడానికి పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తులు గట్టిగా కృషిచేయాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో అభివృద్ధికి సంబంధించి—జరుగుతున్న కార్యకలాపాలను గూర్చి గూడా ఆయన ఈ సందర్భంలో సమీక్ష చేశారు. పరంగంలోనురాష్ట్రం అనుకోతగిన అభివృద్ధిని సాధించలేక పోయిందని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాధింపబడుతున్న అభివృద్ధి తనకు ఏ మాత్రమూ సంతృప్తి కరంగాలేదని అన్నారు.

"ఇప్పుడు ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులు, ఉద్యోగులు ఈ విషయాన్ని గూర్చి ఆలోచించి. ఒక్క వ్యవసాయ రంగంలోనే గాక, ఇతర రంగాలలో గూడా తగిన అభివృద్ధిని సాధించాలంటే, ఏమిచేయవలసి వుంటుందో నిస్సంశయంగా తెలుసుకోగలరని ఆశిస్తున్నాను" అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: పల్లెటట్టులలో జనం సంపదన చాలా తక్కువగా వుంటున్నది. మనిషికి రోజుకు 5 లేక 6 అణాల సంపాదనగూడా వుండటంలేదు. అందువల్ల పంచాయతీరాజ్యం అమలులో వున్న ప్రాంతాలలో నయినా జన యొక్క తలసరి ఆదాయం పెరిగేట్లు చూడాలి.

"దేశంలోను, రాష్ట్రంలోనుగూడా ప్రజాస్వామ్యం ఇంకా శైశవస్థితిలో వుంది. మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తూ వుండగా, ఇతరదేశాలు "వోటిత ప్రజాస్వామ్య" పద్ధతులను అనుసరిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉత్సాహం కలిగాలి అంటే ప్రతి ఒక్కరికి అధికారంలో భాగస్వామ్యం వుండేట్టు వుండాలి. ప్రతి ఒక్కరు అభివృద్ధికోసం జరుగుతున్న ప్రణాళిక ప్రక్రియలో పాల్గొనాలి. ఇట్లా అన్నారు: ఈ మధ్యనే ప్రణాళికాశాఖనుంచి పంచాయతీరాజ్యశాఖకు విడదీశాము. ఈ శాఖను గురించి అధిక శ్రద్ధతో పనిచేయడానికి వీలు కుదిరేందుకు ఇట్లా చేశాము. అధికార వికేంద్రీకరణం జయప్రదం కావాలంటే, ఈ పంచాయతీ రాజ్యవ్యవస్థ జయప్రదం కావలసి వుంది. దీనిమీదనే ఈ అధికార వికేంద్రీకరణ వ్యవహారం ఆధారపడివుంది.

ఈసారి వార్షిక ప్రణాళికలో రాష్ట్రం అభివృద్ధికి ఎక్కువడబ్బు ఖర్చుపెట్టాలని అనుకుంటున్నాము. దాదాపు ఈ వార్షిక ప్రణాళికలోలో రాష్ట్రం అభివృద్ధికోసం 450 కోట్లదాకా ఖర్చు కావచ్చు. ఇందుకు కావలసిన ఆర్థిక సంపత్తిని చాలావరకు మనం మనరాష్ట్రంలోనే సమకూర్చుకోవలసి వుంటుంది. అదిగాక ఈ మొత్తంలో అధికభాగాన్ని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికొరకు వ్యయపెట్టవలసి వుంటుంది.

"1964 లో పంచాయతీ సమితులకు ఎన్నికలు జరుగుతాయి. ఇవి తగినరీతిలో తావులేని పద్ధతులలో జరగాలని మా ఆశ. అందుకు ఇప్పటినుంచి తగిన వాతావరణం ఏర్పడేట్లు మా చుట్టూ వుంది. కొన్ని ప్రాంతాలనుంచి అప్పుడే అసభ్యమైన వార్తలు వస్తున్నాయి. ఈ ఎన్నికలను సరిగ్గా నడవకపోవడంవల్ల అక్కడ అటువంటి పరిస్థితులు ఏర్పడివుండవచ్చు. మనం ఇక్కడ అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా చూచుకోవలసి వుంటుంది.

"ఇట్లా రోజు రోజుకు మనం ఎదుర్కొనవలసి వస్తున్న అన్ని సమస్యలను గూర్చి మీరు సావధానంగా చర్చించాలి. నిర్ణయాలు చెయ్యాలి. అప్పుడు వాటి ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయాలు చేస్తుంది."

సభా ప్రారంభంలో హైదరాబాదుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. భోజ్ రెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఈ సభ రెండు రోజులపాటు జరుగుతుంది.

15 మంది మృతి

ఢాకా, అక్టోబరు 13: నిన్నసాయంత్రం చాల్పాపద్ద ఒక స్టీమరులాంచి మునిగిపోయినప్పుడు కనీసం 15 మంది అయినా మరణించి వుంటారని అంచనావేశారు.

దాదాపు 150 మంది ప్రయాణీకులను ఎక్కించుకొని పోతున్న ఆ లాంచి, ఒక పడవతో గుద్దుకొని మునిగిపోయినట్లు తెలుస్తున్నది.

రాకెట్ ప్రయోగం

భారత్‌లోనే

బొంబాయి, అక్టోబరు 14 : భారత భూభాగంనుంచి ప్రయోగించనున్న అంతరిక్ష పరిశోధక రాకెట్ రోదసీ రహస్యాలఅన్వేషణలో ప్రాథమికమైన రాజ్యాల సహకారానికి కూడా నాంది పలకనున్నది.

వచ్చే డిసెంబర్‌లో భారత్‌లో జరుగనున్న అంతరిక్ష రాకెట్ పరిశోధనలో అమెరికా, రష్యా, ఫ్రాన్సులనుంచి సహాయం లభించనున్నది.

అమెరికా సంస్థ "నాసా" ఈ పరిశోధనా శాస్త్రవిషయక సహాయం అందజేస్తూవున్నది.

రష్యాలోని విజ్ఞాన శాస్త్ర పరిషత్తు, ఫ్రెంచి రోదసీ పరిశోధన సంస్థకూడా శాస్త్రవిషయ సహాయంలో చేతులు కలిపింది.

తిరువనంతపురంకు సమీపంగా కలతుంబాలో రాకెట్ కేంద్ర నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది.

"నాసా" రాకెట్‌లు ఉవ్వబోతున్నది. రష్యా ఒక హెలికాప్టర్ మరియు వాతావరణ పరిశోధన సాధన సామగ్రిని ఉవ్వబోతున్నది.

ఫ్రెంచి రోదసీ పరిశోధన సంస్థద్వారా రాడార్, ఫోటోగ్రాఫిక్ సామగ్రి, బెలియర్ సెంటరీ రాకెట్ ప్రయోగ వసతులు లభించగలవని ఆశిస్తున్నారు.

తొలి కార్యక్రమాలను భారత శాస్త్రజ్ఞులు అమెరికా, రష్యా ఫ్రెంచి శాస్త్రజ్ఞుల సహకారంతో నిర్వహించవలసి వుంటుంది.

తిరువనంతపురంలో రోదసీశాస్త్ర ప్రయోగశాల (స్పేస్ సైన్సులేబరేటరీ) వెంకొల్పవలసిన తంపెట్టారు. ప్రాథమిక కార్యక్రమాలు అప్పుడే కొనసాగుతున్నవి కూడా. రాకెట్లు తీసుకొని వెళ్ళగల గోళము మున్నగునవాటి నిర్మాణం, పరిశోధన ఈ ప్రయోగశాలలోనే జరుగగలదు.



ఆనకట్ట పగిలిన అనంతరం 300 అడుగులఎత్తున జలప్రవాహం పైలీలోయమీద విరుచుకుపడింది. అరడజను గ్రామాలను తుడిచిపెట్టింది. 4000 మందికిపైగా మరణించారు. వరదనీరు తీసిన అనంతరం ఆలోయలో కానవచ్చిన విషాదదృశ్యం ఇది.—యు.పి.ఐ.]

కొలంబో రాజ్యాలకృషి కొనసాగింపు

నాసర్-సిరిమావో నిర్ణయం

—సమష్టి ప్రకటన

కైరో, అక్టోబరు 14 : భారత-చైనాదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాలను ఉపశమింప జేసేందుకు కొలంబోరాజ్యాలు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలన్న కోరికను ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు ఇక్కడ సమష్టిగా జేసిన ప్రకటనలో అభివ్యక్తం చేశారు.

ఆరబ్ రిపబ్లిక్‌లో సింహళ ప్రధాని పర్యటన అంతాన ఈ ప్రకటన విడుదలైంది. భారత-చైనా సరిహద్దు వివాదానికి సంబంధించి ఇంతవరకూ తీసుకొనబడిన చర్యలను సమీక్షించిన అనంతరం ఈ వాయకు లిరువురూ ఈ కోరికను వ్యక్తంచేశారని వర్తమానసియా వార్తాసంస్థ పేర్కొన్నది.

వచ్చేవీడు తటస్థ రాజ్యాల మహాసభను ఏర్పాటు చేయవలసిన "అవశ్యకత" కలదని వీరుభయులు అంగీకరించినట్లు సమష్టి ప్రకటన తెల్పింది.

"ఆ మహాసభ మూలంగా వివిధ రాజ్యాలు పరస్పరం బాగా అర్థంచేసుకోగలిగి, ప్రపంచంలో ఉద్రిక్తత ఉపశమించగలదన్న దృఢమైన విశ్వాసం" వారికి కలదని వర్తమానసియా వార్తాసంస్థ ప్రకటించింది.

పసిబిడ్డసహా ముగ్గురిమృతి

భక్తియార్‌పూర్, అక్టోబరు 13: రాజ్‌గీర్‌కుండంపద్ద (పేడిసిటిజం) జరిగిన ఒక తిరునాళ్లలో క్రిందటి గురువారంనాడు జనం త్రొక్కిళ్లాడుకున్నప్పుడు ముగ్గురు మరణించారని యిక్కడికి అందిన పోలీసు వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది. ఈ మరణించినవారిలో ఒక పసిబిడ్డగూడా వుంది. మత సంబంధమైన ఆ మల్‌మాస్ ప్రాంతాల మేలా ఉత్సవాల సందర్భంలో 80 వేల పైచిలుకు జనం వచ్చారు.

1000 మంది మరణం

క్యూబాలో తుఫాన్ ఫలితం

మియామి (ఫ్లారిడా), అక్టోబరు 14: 'ఫ్లారా' అనే తుపానువల్ల క్యూబాలో 1000 మంది హతులైనట్లు ఇప్పుడు తేలింది.

ఈ తుపానువల్ల పాడైపోయిన సర్వస్వాన్ని తిరిగి తాను పునర్నిర్మిస్తానని క్యూబా ప్రధాని డా. కాస్ట్రో నిన్న ప్రతిజ్ఞ చేశారు.

హవానా రేడియోద్వారా ఒక ప్రకటన చేస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: ఈ తుపానువల్ల కామగేస, ఓరియంట్ రాష్ట్రాలు బాగా దెబ్బతిన్నాయి. కోట్లకొద్దీ "ఏసా"లు నిలువచేసే అన్ని ఆ రాష్ట్రాలలో నష్టమైపోయింది. వేలకొద్దీ ఇళ్లు పడిపోయినాయి. రైతులు, వ్యవసాయకూలీలు సర్వనాశనం అయిపోయారు. పంటలు, పశువులు ధ్వంసమైపోయాయి. మధ్య ఓరియంట్ రాష్ట్రంలో రోడ్లు, రైలు మార్గాలు నామరూపాలు లేకుండా దెబ్బతిన్నాయి."

తుపాను దెబ్బతిన్న రాష్ట్రాలలో పర్యటించివచ్చిన అనంతరం శ్రీ కాస్ట్రో ఈ ప్రకటన జారీచేశారు.

ఈ తుపాను మొన్న గురువారంనాడు క్యూబాలోను, హైతీలోను నానా బీభత్సాన్ని తెచ్చిపెట్టింది. ఒక్క హైతీలోనే దీనివలన 5 వేల మందికిపైగా మరణించారు

చైనా వనితలతో ప్రేమకలాపం

హాంకాంగ్ రేడియో ఆపరేటర్లకు హెచ్చరిక

లండన్, అక్టోబరు 14: హాంకాంగ్‌లో పనిచేస్తున్న రేడియో ఆపరేటర్లు (పౌర విభాగం) గనుక చైనా వనితలతో ప్రేమలాపాలకు దిగితే రక్షణ వ్యవహారాలక్రింద చర్య నడిపించబడుతుందని బ్రిటిష్ విమానశాఖ వాళ్లు ప్రకటించారు.

తినుబండారాలు కల్తీ చేసేవారికి ఉరిశిక్ష

జగ్జీవనరాం సూచన: 'సమాజ వ్యవస్థలో పెద్దమార్పు రావాలి'

న్యూఢిల్లీ, అక్టోబరు 14 : తినుబండారాలనూ, మందులనూ కల్తీచేసేవారికి ఉరిశిక్ష తప్ప మరొకటి చాలదని శ్రీ జగజీవన్ రాం అన్నారు.

చట్టపరిధుల్లోపల్లో డబ్బు ఆర్జించే వారిని బయటపెట్టాలని, సమాజంలో డబ్బునుపట్టి హోదా ఏర్పడటంఅనేది కూడదనికూడా శ్రీ జగజీవన్‌రాం నిన్న ప్రజాసేవక సంఘం అధ్వర్యాన జరిగిన ఒక సభలో ఉపన్యసిస్తూ అన్నారు. సమాజవ్యవస్థలో మార్పు అవసరం. అందుకు ప్రజల మనస్సుల్లో పెద్ద మార్పు రావడం అవసరం. మంత్రిపదవులను పదలుకొన్న కాంగ్రెస్ నాయకులు సమాజవ్యవస్థను మార్చే సాధన విధానాలను గురించి ఆలోచిస్తున్నారు. కొద్దిమంది ప్రయోజనంకోసం చాలామంది శ్రమ వినియోగం కావడం అనేది పోవాలి. ప్రభుత్వ శాఖల్లో నిర్ణయాలు త్వరగా జరిగేటట్టు వ్యవహారపద్ధతులు మారటము, అవినీతిని అరికట్టటం, మధ్యతరగతి ప్రజలనూ, అదిగువతరగతి ప్రజలనూ సన్నిహితంచేయటం మొదలైనవి సమాజంలో పెద్ద మార్పు తేగలవు.

ధరలు పెరిగిపోతున్నాయని ప్రజలు భయపడరాదు. ధరలను నిలవరించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే జీతాలు హెచ్చుతూ వుంటే ధరలు హెచ్చుటమనేది వుంటూనే వుంటుంది. మధ్యతరగతి వారూ; ఆ దిగువతరగతివారూ నిరాడంబరత్వాన్ని అలవర్చుకోవాలి. కొరతగా వున్న వస్తువుల వాడకం తగ్గించాలి. లాలాజపతిరాయ్ స్థాపించిన ఈ సమాజం ప్రజలకు సంగతి సందర్భాలు తెలియజేట్టు చేసి, సమాజవ్యవస్థలో మార్పు సులభమయ్యే వాతావరణం కలిగించేందుకు తోడ్పడగలదని ఆశిస్తున్నాను, అని శ్రీ జగజీవన్ రాం అన్నారు.



ఇటలీలో బుధవారంరాత్రి పగిలిపోయిన వాజెంటు ఆనకట్ట. దానివల్ల 360 అడుగులు. ఇది ప్రపంచం మొత్తంమీద పెద్దదైన "ఆర్చి డాం" పైనీటిమీద దీని నిర్మించారు. —యు. పి. ఐ.]

చైనా-భారత్ వివాదం: చౌఎన్‌లైపాతపాట

నెహ్రూతో ముఖాముఖి చర్చలకు తాను సిద్ధమేనని ధర్మపన్నం

పెకింగ్, అక్టోబర్ 14: చైనా ప్రధాని చౌఎన్‌లై భారతదేశంతో తమ దేశానికి వచ్చిన సంఘర్షణకు బాధ్యతనంతనూ భారతదేశం నెత్తిమీదికి నెట్టివేస్తూ, ఈ సమస్యను సమరసంగా పరిష్కరించుకోవటమే సదా తమ సంకల్పమని ధర్మపన్నం వల్లించారు.

రాయిటర్ వార్తాసంస్థ జనరల్ మేనేజరు జెరాల్డ్ లాంగ్‌తో సంభాషిస్తూ శ్రీ చౌఎన్‌లై చైనా సరిహద్దున విస్తారంగా సేనలను సమీకరిస్తున్నదనీ దండయాత్రకు సన్నాహం చేస్తున్నదనీ, చైనా విమానాలు భారత ఆకాశపరిధిని అతిక్రమిస్తున్నవనీ న్యూఢిల్లీనుంచి 'నిరంతరం' వెలువడే వార్తలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు.

పైగా, భారతసేనలే చిన్న చిన్న బృందాలను గస్తీకీ, కవ్వింపుకీ తమ ప్రాంతంలోకి వాస్తవంగా పంపినవని, దరిమిలాను వాటిని ఉపసంహరించినవనీ ఇటువంటివి ఈ సంవత్సరం అనేక పర్యాయాలు జరిగినవనీ ఆయన ఆరోపించారు.

చైనా తీసుకొన్న అనేక చర్యలవల్ల చైనా-భారత్ సరిహద్దున పరిస్థితి చల్లబడిందనీ, భారతదేశం కొత్తగా కవ్వింపుచర్యలు ప్రారంభిస్తేతప్ప ఇప్పటి పరిస్థితి మారదనీ, చైనా తనకుతానై ఎటువంటి సంఘర్షణమూ ప్రారంభిరచదనీ ఆయన 'హామీ' ఇస్తున్నట్లుగా మాట్లాడారు.

శాంతియుత సహజీవనసిద్ధాంతాలను కూడా భగ్నంచేసింది భారతదేశమేననీ, తాము వాటిని అనుసరిస్తూనే వున్నారనీ, ఎన్నో దేశాలతో తాము చేసుకున్న సంధులూ, ఒడంబడికలూ బద్దలయినవనీ వాటిని ఉల్లేఖించారనీ శ్రీ చౌఎన్‌లై అన్నారు.

భారతదేశంతో సంబంధాల గురించి శ్రీ లాంగ్ అడిగిన ప్రశ్నకు చైనా ప్రధాని ఇట్లా ప్రత్యుత్తరం ఇచ్చారు:

చైనా భారతదేశాలు రాజ్యాధిపతులతో సహా ఏ స్థాయిలోనైనా వరే సంప్రతింపులు పునః ప్రారంభించాలని చైనా ఇదివరకే సూచించింది. అయితే అందుకుముందు షరతులేమీ పెట్టరాదని చెప్పింది. ప్రధానమంత్రి నెహ్రూ చైనా రావటానికి వీలుకాకపోతే భారతదేశం వెళ్లటానికి చైనా ప్రధాని సిద్ధం. ఈ ప్రతిపాదనను మేము ఉపసంహరించుకోలేదు.

చైనా తీసుకొన్న అనేక చర్యలవల్ల చైనా-భారత సరిహద్దు పరిస్థితి ఇప్పుడు చల్లబడివుంది. మొట్టమొదట కవ్వింపు చర్యలు జరిపింది మేముకాదు. ఇకమీదట కూడా మేము ఆ పనిచేయము. భారత సాయుధ బలగాలు మళ్ళీ వాస్తవ అధీనరేఖదాటి మా ప్రాంతంలో ప్రవేశిస్తేతప్ప పరిస్థితి మళ్ళీ ఉద్రిక్తం కాజాలదు.

చైనా విస్తారంగా సేనలను సమీకరిస్తున్నదనీ, దండయాత్రకు సన్నాహం చేస్తున్నదనీ, చైనా విమానాలు భారత ఆకాశపరిధిని అతిక్రమిస్తున్నవనీ న్యూఢిల్లీనుంచి నిరంతరం వార్తలు వెలువడుతున్నాయి. ఆ ఆరోపణలన్నీ పూర్తిగా ఆధారరహితాలని నేను మీకు గట్టిగా చెప్పగలను.

అమాటకువస్తే భారత సేనలే చిన్నచిన్న బృందాలను గస్తీకీ, కవ్వింపు చర్య కూ మా వైపుకు వాస్తవంగా పంపారు. తర్వాత మళ్ళీ వారిని ఉపసంహరించారు. ఈ సంవత్సరం అనేకసార్లు ఇది జరిగింది.

సంఘర్షణ మళ్ళీ చెలరేగుతుందేమో పరదేశీ స్నేహితులు కొందరు ఆందోళన చెందుతున్నారు. కాని మా వైఖరి మన్నప్పటికీ ఏ సంఘర్షణమూ మేము ఎన్నడూ ప్రారంభించము. భారతదేశం కొత్తగా కవ్వింపు చర్యలు ప్రారంభించనప్పుడు ప్రస్తుత పరిస్థితి అట్లాగే వుంటుంది. కొలంబో దేశాలు ఆరూ మధ్యవర్తిత్వం జరుపుతూ వుండగా భారతదేశం ఉద్రిక్తతను సృష్టిస్తే, ఆదేశాలు వారించవచ్చు.

శాంతియుత సహజీవనం

శాంతియుత సహజీవనం పట్ల చైనా వైఖరిగురించి అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ కూడా శ్రీ చౌ-ఎన్‌లై భారతదేశంతో సంఘర్షణ ప్రసక్తి తెచ్చారు. మేము ఎన్నో దేశాలతో నిరాక్రమణ సంధులూ, స్నేహ ఒడంబడికలూ, సరిహద్దు ఒప్పందాలూ చేసుకొన్నాము. వాటన్నిటిలోనూ శాంతియుత సహజీవన సంధానాలను అనుసరిస్తామని ప్రకటించాము. మేము ఆ విధంగా ప్రకటించినప్పుడు వాస్తవంగా వాటికి కట్టుబడి వుంటాము

శాంతియుత సహజీవన సంధానాలను మొదట మేము 1954 లోనే ప్రవచించాము. చైనాలోని టిబెట్టుప్రాంతానికీ భారతదేశానికీ మధ్య వ్యాపార, రాకపోకల సంబంధాల విషయమై చైనా భారత్ చేసుకున్న ఒప్పందంలో అవి తొట్టతొలిగా సమోదుచేయబడినాయి. అటుపైన ఇతర దేశాలతో చైనా సంబంధాలకు కూడ అవి విస్తరించబడినాయి.

ప్రాగ్దేశ కూటమికి చెందిన చైనా పొరుగుకూటమికి చెందిన పాకిస్తాన్‌తో మంచి షరతులతో ఒక సరిహద్దు ఒప్పందం చేసుకొన్నది. నేపాల్, బర్మాలతో కూడా అటువంటి ఒప్పందాలనే చేసుకొన్నది. అఫ్ఘనిస్తాన్‌తో కూడా చేసుకోబోతున్నది.

అనేక పాశ్చాత్యదేశాలతో సహా, ఇంకా దూరంగావున్న చాలాదేశాలతో చైనా మంచి సంబంధ బాంధవ్యాలు కలిగివుంది.

చైనా భారతసరిహద్దు తగాదా పరిష్కారమయి తీరుతుందని మాకు గట్టి నమ్మకం వుంది. అది జరుగకపోటానికి ఎటువంటి కారణమూలేదు.

భారతదేశ ప్రస్తుతవైఖరి, ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగించవలసి వారి అవసరాన్నుంచి ఏర్పడుతున్నది. అది అమెరికా అవసరాన్ని తీర్చుతున్నది. అని శ్రీ చౌఎన్‌లై అన్నారు.

కాన్ఫెడరేషన్ కాంగ్రెసు పార్టీ సమావేశంపై తగాదా

17 మంది సభ్యుల నిష్క్రమణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 13: నిన్న జరిగిన ఈ నగరపాలక సంఘ కాంగ్రెసుపార్టీ సమావేశంనుంచి మాజీ నగరపాలక సంఘాధ్యక్షుడు శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్ వాయకత్వాన 17 మంది సభ్యులు నిష్క్రమించారు

ఈ సమావేశం "పట్టానికి, నిబంధనావళికి విరుద్ధంగా ఏర్పాటైంద"నీ, అందువల్ల "చెల్లనేరద"నీ వీరు పేర్కొన్నారు.

18 మంది సభ్యుల అభ్యర్థనపై పార్టీ కార్యదర్శి శ్రీ కె. వి. వండరినాథ్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎం. జీలానీ సమావేశానికి హాజరుకానందువల్ల, కార్యక్రమ నిర్వహణకుగాను శ్రీయుతులు ఎం. ఆర్. శ్యామారావు, వేద్‌ప్రకాశ్ దుసాజ్‌ల పేర్లను అధ్యక్ష స్థానానికి ప్రతిపాదించటం జరిగింది. శ్రీ శ్యామారావుకు (తిరుగుబాటు దారు) ఎక్కువ ఓట్లు వచ్చినందున ఆయన అధ్యక్షపీఠం అలంకరించి, సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

17 మంది సభ్యుల నిష్క్రమణకు పూర్వం సమావేశంలో మొత్తం 41 మంది సభ్యులు ఉన్నారని నగరపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కొండలరెడ్డి తెల్పారు. తమ వర్గానికి చెందిన సభ్యులు తటస్థంగా ఉన్నారనీ, అయితే వారిలో ఒకరైన శ్రీ కోసిన్‌బేగ్ ఉపనాయకుడుగా ఎన్నికైనదరిమిలా ఆయన ఆ పదవిని అంగీకరించారనీ వివరించారు.

నిష్క్రమించినవారిలో శ్రీయుతులు వేద్‌ప్రకాశ్ దుసాజ్, కె. నరసింహారావు, బి. ఎం. రాజ్, శంకరసింగ్, జగదీశ్, శ్రీనివాసదేవ్, చైతన్యరంగనాయకులు, టి. అంజయ్య, రాజ్‌పాల్, బలరామ్ (స్థాయీ సంఘం అధ్యక్షుడు), యాద్గిరి, అబుబాకర్, పి. స్వామి, ఎం. స్వామి, కె. ఆర్. అబ్బయ్య, బుఖ్‌రామ్‌గుప్త, శ్రీమతి ఆశాదేవి ఉన్నారు.

సమావేశం జెటుకలిగించే వాతావరణంలో కొనసాగుతున్నందువల్లనూ, ముఖ్యత్వం విచ్ఛలవిడిగా వ్యక్తమైనందువల్లనూ తాము నిష్క్రమించినట్లు శ్రీ కె. నరసింహారావు తెల్పారు.

17 మంది సభ్యుల నిష్క్రమణానంతరం ఎజెండాలోని మొదటి అంశాన్ని అనుసరించి కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది.

నగరపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ జయాచార్ పార్టీనాయకుడుగానూ, శ్రీ మోసిన్‌బేగ్ ఉపనాయకుడుగానూ, శ్రీ కె. వి. వండరినాథ్ కార్యదర్శిగానూ, శ్రీ పి. వి. ఆర్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగానూ, నగరపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటేశం ప్రధాన సచివుడ్‌గానూ, శ్రీ ఎన్. సత్యనారాయణ్ శాస్త్రి కోశాధికారిగానూ ఎన్నికయ్యారు.

శ్రీయుతులు రామమూర్తినాయుడు, జి. గాంధయ్య, బి. మాణిక్యం, కె. నరసింహారావు, దామోదర్‌దాస్ కే, రన్‌జీత్‌సింగ్, ఎర్రం రంగనాయకులు, ఎం. ఎ. బషీర్ పాలకమండలి సభ్యులుగా ఎన్నికయ్యారు.

స్థాయీసంఘం సభ్యత్వానికి "మూడు రోజులలోగా" రాజీనామా ఇవ్వవలసిందని నగరపాలక సంఘాధ్యక్షుణ్ణి కోరుతూ సమావేశం ఒక తీర్మానాన్నికూడా ఆమోదించింది.

నగరపాలక సంఘాధ్యక్షుని రాజీనామావల్ల స్థాయీసంఘంలో ఏర్పడే ఖాళీకి నగరపాలక సంఘ కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీ రామమూర్తినాయుడును అభ్యర్థిగా నిర్ణయించి సమావేశం నిశ్చయించింది.

వాయిదాపడి, ఈ 22 వ తేదీన జరుగనున్న నగరపాలక సంఘ సర్వసభ్య సమావేశం ఎజెండాను పరిశీలించేందుకు పార్టీ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలనికూడా తీర్మానించింది.

"నగరపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక విషయమై ఇటీవల కొనసాగిన వివాదాన్ని పురస్కరించుకుని ఏ సభ్యునిమీద ప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఎట్టి చర్య తీసుకోలేద"ని ఆశిస్తూ సమావేశం మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, బాబా ఖరక్‌సింగ్, డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ, శ్రీ ఎర్రం నీరారెడ్డి మరణించిన సందర్భంలో సమావేశం సంతాపం వెల్లడించింది.

స్థాయీసంఘం ఆక్షేపణ: ప్రభుత్వం తిరస్కృతి

పురపాలకశాఖ డైరెక్టరు ఈ నగరపాలక సంఘం కార్యాలయాన్ని ఖాళీచేసి సమస్యపై నగరపాలక సంస్థ స్థాయీ సంఘం తెల్పిన అభిప్రాయాన్ని రాష్ట్రప్రభుత్వం తిరస్కరించింది.

"నగర పాలకసంఘ కార్యాలయాన్ని వీటా ఖాళీ చేసేందుకు చట్టంలోని 676 వ సెక్షన్ నిబంధనం కర్యంచలేద"నీ, అట్టి పాలుసారి ఖాళీల్లో నగరపాలక సంఘం సరిపాలనాధికారానికి, హోదాకు అంతరాయం కలుగుతుంద"నీ స్థాయీ సంఘం అభిప్రాయపడింది.

ప్రభుత్వం పంపిన ప్రత్యుత్తరంలో ఇలా ఉంది: "నగరపాలక సంఘానికి తోడ్పడటమే ఈ ఖాళీ ప్రధానోద్దేశమైనప్పుడు, దీనివల్ల నగరపాలనాధికారానికి, హోదాకు భంగం కలుగుతుందనటూ స్థాయీ సంఘం చేసిన వాదాన్ని ప్రభుత్వం ఆమోదించలేకపోతోంది. అంతేకాక ఖాళీ అవసరమా కాదా అన్న విషయాన్ని పరిపాలన అవసరాల దృష్ట్యా గవర్నరు నిర్ణయించవలసి ఉంటుంది."

క్రీడారంగం

హాలెండుపై భారత హాకీ జట్టు గెలుపు

అమ్‌స్టెల్‌వీన్, హాలెండు, అక్టోబర్ 14: నిన్న నిర్వహించబడిన హాకీ మ్యాచీలో భారత్ హాలెండును ఒకే ఒక గోలుతో ఓడించింది. ఇటీవల లాయిన్స్ (ఫ్రాన్సు)లో జరిగిన హాకీటోర్నమెంటులో హాలెండు పాకిస్తాన్‌ను ఓడించిపుండడం గమనార్హం.

హాలెండు-భారత్ మ్యాచీలో ఏరాను సమయానికి భారత్ ఒక్కగోలుఆధిక్యంలోవున్నది. 190 నిముషంలో ఇన్‌స్టెడ్ లెఫ్ట్‌పాటిక్ ఆ గోలు సాధించారు.

7 మంది ప్రేక్షకులు ఈ పోటీని తిలకించారు.

భారతజట్టులో గుబక్స్‌సింగ్, జోగిందర్ సింగ్: దర్శన్‌సింగ్, గర్మిత్‌సింగ్ మిక్కిలి పరిభావంతంగా ఆడినారు.

విజయనగరం 5 వికెట్లకు 69

హైదరాబాదు క్రికెట్ పోటీ ఫలితం

హైదరాబాద్, అక్టోబర్ 13: మొయిన్ ఉద్దౌలా గోల్డ్‌కప్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ నేడిక్కడ ఫతేమైదానంలో ప్రారంభంకాగా విరుటి: విజేలైన ఆస్ట్రేలియా సిమెంట్ కంపనీ మొదటి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే ఆల్‌ఔట్ అయింది.

దరిమిలా విజయనగరం ఎలెవన్ మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి నేటికి ఆట పూర్తియయ్యేలోగా ఐదు వికెట్లకు 69 పరుగులు గానించింది.

స్కోరు సంగ్రహస్వరూపమిది:

ఏ. సి. సి: మొదటి ఇన్నింగ్స్—125.

[ఆర్. జి. నర్మర్లి—67, డ్రమ్మర్—0; సి. జి. బోర్డే 24 పరుగులకు ఐదు వికెట్లు.]

విజయనగరం ఎలెవన్: ఐదు వికెట్లకు 69.

[మంజ్రేకర్ 17, పటౌడీ నవాబ్—1;

కాబెట్ 23 పరుగులకు మూడు వికెట్లు నన్నవరించారు.]

జాతీయ వాలీబాల్ పోటీలు

గ్వాలియర్‌లో నిర్వహణ

అలహాబాద్, అక్టోబర్ 12: జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌పోటీలు గ్వాలియర్‌లో నవంబర్ 24 వ తేదీనుంచి జరుగుతవి.

పురుషులకు, స్త్రీలకు విడివిడిగా పోటీలు వుండగలవు.

జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఖరగ్‌పూర్, అక్టోబర్ 12: మూడవ ఇంటర్ రైల్వే జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో నేడు, రెండవరోజున, ఆగ్నేయ రైల్వే 35 పాయింట్లు సంపాదించి ప్రథమస్థానం వహించివున్నది. దక్షిణ రైల్వే 28 పాయింట్లు, తూర్పు రైల్వే 24 పాయింట్లు సంపాదించినవి.

కృష్ణా జిల్లా బాడ్మింటన్ పోటీ

గుడివాడ, అక్టోబర్ 12: స్థానిక గుడివాడ క్లబ్‌లో 1963 కృష్ణాజిల్లా బాడ్‌మింటన్ టోర్నమెంట్ల గుడివాడ క్లబ్‌లో నవంబరు 8 నుంచి 10 వ తేదీవరకు సీనియరులకు, బాలురకు జరుగనని, నదరు ఆటలో పాల్గొనువారిని 1963 డిశంబరులో నెల్లూరులో జరుగు 3 వ ఇంటర్ డిస్ట్రిక్టు టోర్నమెంటుకు ఎన్నుకొనబడుదురని, 31-10-63 లోపల పాల్గొనువారు వారి దరఖాస్తులను పంపవలసినదిగా నిర్వాహక కార్యదర్శి శ్రీ యస్.యస్.ఆర్. ఆంజనేయశాస్త్రి విజ్ఞప్తిచేయుచున్నారు. (స్వ. వి.)

ఢిల్లీ సెమిఫైనలులో సికిందరాబాద్ టీము

గోవాజట్టుపై గెలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13. ఢిల్లీక్లాత్ మిల్స్‌ఫుట్‌బాల్ టోర్నమెంటులో సికిందరాబాద్ జట్టు వి. ఎమ్. ఐసెంటరీ జోవా జట్టుపై వాకార్‌క్లబ్‌ను 4-2 గోలులతో ఓడించి సెమిఫైనలు చేరుకొన్నది.

ఇంటర్‌ముందు జరిగిన పోటీలో కలకత్తా జట్టు మాహమ్మడన్ స్పోర్టింగ్ ఢిల్లీకోల్ట్స్‌పై 2-1 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనలులో అడుగుపెట్టింది.

ఉస్మానియా-కలకత్తా పోటీ

గౌహతి, అక్టోబర్ 13: నేడిక్కడ ఉత్తరమండలం అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనలులో కలకత్తా నిరుటి జాయింట్‌హోల్డర్లు జాదవ్‌పూర్‌ను 2-0 గోలులతో ఓడించింది.

ఇక కలకత్తాకు, దక్షిణమండలం విజేత లైన ఉస్మానియాకు గౌహతిలో అక్టోబర్ 16 వ తేదీనుంచి అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఫైనలుపోటీ జరుగుతుంది.

రబ్బరు స్టాంపులు

మీ అడ్రస్ రబ్బరు స్టాంపు రు. 2-50. బుక్‌పోస్టు, రిజిస్టర్డు, పార్సెలు 14 స్టాంపుల సెట్ రు. 3-50. ఏజంట్లు కావలెను. విజయ్ ట్రేడర్స్, గుంతకల్లు. (ఆంధ్ర)

భర్గ ప్రకటనలు

మీరు యేవైనా చిన్న చిన్న ప్రకటనలు తక్కువ రేట్లలో ఫలం అధికముగా వుండేట్లు చెయ్యదలచినయెడల ఆంధ్రపత్రికలో ప్రకటించండి:

||

వివరములకు:

అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, ఆంధ్రపత్రిక, మద్రాసు—1.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 14: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. సన్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కులుబియ్యం	56/62
4. నంబరు 19 బియ్యం	52/60
5. గొట్టిబియ్యం	52/50
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్లజొన్నలు	42/46
12. చాప్తి జొన్నలు	30/36
13. పచ్చ జొన్నలు	31/32
14. పసుపు	140/146
15. కందులు	65/70
16. ఎర్రకందులు	55/66
17. పెసలు	47.50/52.50
18. మినుములు	58/63
20. శనగలు	48/51.50
21. ఉలవులు	27/30
22. బెల్లము	90/95
23. మిర్చి	220/252
24. చింతపండు	35/75
25. ఉర్లిగడ్డ	22/27.50
26. గోధుమలు	55/64
27. ఎర్రగోధుమలు	48.00
28. కుక్క గోధుమలు	50/55
29. కుసుమలు	45/49
30. నువ్వులు	52/100
31. ఇరాతి పలుకు చిన్నవి	60/75
32. ఇరాతి పప్పు పెద్దది	80/115
33. ఆముదాలు	57/59
34. పత్తి గింజలు	33/36
35. నూనె	18.12
36. పెద్ద కందిపప్పు	92/93
37. చిన్న కందిపప్పు	80/88
38. పెసరపప్పు	80/82
39. శనగ పప్పు	66/68
40. సీస శనగ పప్పు	55/61
41. మినపప్పు	76/77
42. లంక పప్పు	51.50/54
43. ధనియాలు	65/76
44.	38/65

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 14: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 230-00
2. వెండి 10 గ్రాములు రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 14:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములకు)	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు	177.00
వేరుశెనగ పిండి 72 కిలోగ్రాముల బస్తా రు.	29.75

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు రు.	142

వేరుశెనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం)	
బోల్డు	76-00
సుపీరియర్	78-00
శీతకాలపు పంట	71-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్విన్ యం. యస్.	రు. 51-75
ఆరోస్	రు. 51.00
రాజా	రు. 51.00

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 14:

వెండి (రెడి) ప్రారంభధర	రు 234-50
కలకత్తా. వెండి (రెడి) ప్రారంభధర	రు 228-50

ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు

కార్యవర్గం ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 14: ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కలిసి ఒక సంఘం ఏర్పడి, ఆ సంఘం అధికారులను, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంలో జరిగిన విద్యార్థుల సమావేశానికి ప్రజ్ఞాళి విద్యార్థి నాయకులు, ఉస్మానియా విశ్వ విద్యాయంలోని పోస్ట్ గ్రాడ్యుయేట్సు. ఆంధ్ర వేంకటేశ్వర విశ్వ విద్యాలయాలలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల ప్రతినిధులు హాజరైనారు.

ఈ సంఘం అధ్యక్షునిగా పుండాలని రాష్ట్రీ అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని అర్థించడానికి ఈ సమావేశంలో నిశ్చయించబడింది.

ఈ సమావేశంలో ఈ సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. కేశవరావు, కన్వీనరుగా శ్రీ ఎల్. పాంచజన్యం ఎన్నిక అయినారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా శ్రీయుతులు జె. అజీజీఖర్, కె. అన్నారెడ్డి, సహకార కార్యదర్శులుగా శ్రీయుతులు టి. ఆనందరావు, ఐ. కుల్‌కర్ణి కుమారి శేషిన్నా, కార్యవర్గ సభ్యులుగా మరో 21 మంది ఎన్నిక అయినారు.



కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ కె. ఎల్. రావుగారికి గుడివాడ పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు. పురపాలక సంఘం భవనం ముందు తీసిన ఈ చిత్రంలో అధ్యక్షులు శ్రీ కె. రాజబాపయ్యగారితోపాటు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు గారిని కూడా చూడవచ్చు.

బ్యాంకు బ్రద్దలుకొట్టిన ఉపాధ్యాయులు

కార్వార్, అక్టోబర్ 12: కెనరా జిల్లా ప్రైమరీ ఉపాధ్యాయుల సహకార బ్యాంకును బ్రద్దలుకొట్టి, డబ్బు, బ్యాంకు అకౌంటు పుస్తకాలు, అపహరించారనే ఆరోపణపై యీ బ్యాంకు తాలూకు ముగ్గురు ఉద్యోగులను అకోలాలో అరెస్టు చేశారు. సాక్ష్యాధారాలను గూడా వీరు మాయంచేశారు. వీరిని శుక్రవారంనాడు కార్వార్ ఫస్టుక్లాస్ జుడిషియల్ మేజస్ట్రేటు ముందు హాజరు పరచగా, మరికొంత దర్యాప్తునిమిత్తంమూడు రోజులపాటు పోలీసు నిర్బంధంలో ఉంచవలసినదిగా మేజస్ట్రేటు ఉత్తరువుచేశారు. అరెస్టయిన ఉద్యోగులలో యిద్దరు ప్రైమరి ఉపాధ్యాయులున్నారు.

పాలకొల్లు పట్టణ అభివృద్ధి పథకం

హైదరాబాదు, అక్టోబర్ 13: పాలకొల్లు పట్టణ అభివృద్ధి పథకాన్ని (టౌన్ ప్లానింగ్ స్కీము) తయారుచేసి 1964 మార్చిలోగా మంజూరు నిమిత్తం రాష్ట్రీ ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పాలకొల్లు పురపాలక సంఘాన్ని ఆదేశించారు.

కలమళ్ల గ్రామంలో పోలీసు బందోబస్తు

హైదరాబాదు, అక్టోబరు 13: కడపజిల్లా కలమళ్ల గ్రామంలో పోలీసు బందోబస్తు 15 అక్టోబరునుంచి మరో 6 నెలలపాటు పాడిగించారు. గ్రామం ఇంకా స్థిమిత పడనందున తగు చర్య తీసుకోవడం అయినట్లు తెలుస్తున్నది.

హనుమాన్ జంక్షన్ వద్ద వంతెనల విస్తరణ

కాలిబాటల నిర్మాణం: త్వరలో పనులు ప్రారంభిస్తామని రహదార్ల మంత్రి ప్రకటన

హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 14: హనుమాన్ జంక్షన్ వద్దవంతెనలవిస్తరణ, కాలిబాటల నిర్మాణపు పనులను త్వరలోనే తమశాఖ ఉద్యోగులు చేబట్టగలరని ఆంధ్రప్రదేశ్ రహదార్ల మంత్రి శ్రీమీర్ అహమ్మద్ అలీఖాన్ గత శుక్రవారం ఇక్కడ చెప్పారు.

స్థానిక పౌరుల తరఫున శ్రీ పి. వి. రత్నం మంత్రికి స్వాగతపత్రం సమర్పిస్తూ ప్రయాణీకులకు విశ్రాంతిశాలలను, మరుగుదొడ్లను నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగాను, పోలీసు టీటుకు గొడుగును ఏర్పాటు చేయవలసిందిగాను కోరారు.

వ్యవసాయంకొరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి కనెక్షన్‌లు ఇవ్వటం విషయంలో ఇకమీదట జాప్యం జరగకుండా తగు ఏర్పాట్లు చేస్తానని, జాప్యం ఎందుకు జరిగిందో తెలుసుకుంటానని; వ్యవసాయమునకు కావలసిన విద్యుచ్ఛక్తి సప్లయి వెంటనే మంజూరుఅయ్యేట్లు చూడవలసిందని అధికారులకు చెబుతానని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి పత్రికావిలేఖరులకు చెప్పారు.

ఈ ప్రాంతంలో జనవరినుండి, మంజూరయిన పథకములలో చాలావాటికి నేటివరకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వలేదనీ, రైతులు సూపరింటెండెంట్ ఇంజనీరు, డివిజన్ ఇంజనీరు కార్యాలయముల చుట్టూ తిరుగుచున్నా ఫలితం శూన్యంగానే వున్నదనీ, పెక్కుమంది రైతులు మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డికి విన్నవించుకొన్నారు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, అక్టోబర్ 16

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 సుసర్ప శివరం 7-45 లఘుబాణ్ ఆస్టే: ఖయాల్ 8-15 దేశభక్తి గీతాలు: బృందగానం 8-30 పింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-00 వాతావరణసూచన.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 లఘుబాణ్ ఆస్టే: ఖయాల్ 1-40 హిం. వా. 2-00 బి వరకె 2-10 ఉ. వా. 2-20 బి వరకె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 బి వరకె 8-00 నాటిక (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలిత సంగీతము 9-15 ఉ. వా. 9-30 లం. ప్రసంగం 9-45 నాటిక (ఉర్దూ) 10-15 లఘుబాణ్ ఆస్టే: ఖయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీ.)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

[హైదరాబాదు మాత్రమే]

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరకె 7-45 ప్రసార సూచన.

(49.02 మీ.)

8-00 ఎ వరకె.

(42.02 మీ)

మ. 12-30 ఎ వరకె 2-10 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వరకె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పింజమూరి వరదరాజ అయ్యంగార్ 8-00 ఎ వరకె 9-15 లం. ప్రసంగం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వరకె 9-45 సంగీతామృతం 10-30 ఎ వరకె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు వార్తలు

ఇల్లుతనఖా బ్యాంకులకు ఋణాలు:పరిమితి హెచ్చింపు

మదరాసు, అక్టోబర్ 13: ఇల్లుతనఖా బ్యాంకులనుంచి ఒక వ్యక్తికి అప్పయిచ్చే గరిష్ఠ మొత్తాన్ని రు 5 వేలనుంచి రు 10 వేలకు హెచ్చించాలని మదరాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతానికి యీ చర్య కొత్త నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుంది కాని, మరమ్మతులకు తదితర పనులకు వర్తించదని రాష్ట్రీ ఆహార సహకారశాఖ మంత్రి శ్రీ యస్.యస్. యస్. మన్నాడియర్, యీ ఉదయం యిక్కడ సహకార ఇల్లుతనఖా బ్యాంకుల చతుర్థవార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ విజ్ఞప్తిచేశారు.

హిందీ ప్రతిఘటనకు డి. ఎం. కె. 'ఉద్యమం'

మదరాసు, అక్టోబర్ 13: రాజ్యాంగంలో అధికారభాషకు సంబంధించిన 17 వ భాగం ప్రతులను నవంబర్ 17 న ట్రిప్లికేన్ బీచి వద్ద దగ్ధంచేస్తానని ద్రవిడ మున్నేత్రకజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై ప్రకటించారు.

పదమూడు మాసాలపాటు కొనసాగే యీ 'పోరాటం'లో రాజ్యాంగంలోని 17 వ భాగం ప్రతులను దగ్ధంచేయటం. కేంద్రప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరగటం జరుగుతుందని యీ పాయంత్రం నుంగంబాకంవద్ద జరిగిన డి. యస్. కె. హిందీ వ్యతిరేక సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఈ ఆందోళన శాంతియుతంగా జరుగుతుంది. అయితే సమందిగల ఒట్టు యిందులో పాల్గొంటాయనీ ఆయన అన్నారు.

హిందీ వ్యతిరేక పోరాట కార్యక్రమం (సరం, చిత్తూరు (ఆంధ్రప్రదేశ్), బెంగుళూరు (మైసూర్), తిరువేంద్రం (కేరళ) లలో ప్రభుత్వ కార్యాలయాల పికెటింగ్ జరుగుతుందన్నారు.

హిందీప్రచార కేంద్రాలవద్ద గూడా యీ పికెటింగ్ జరుగుతుంది.

దేవాలయంలో ఆభరణాలు మాయం

మధురై, అక్టోబర్ 13: కారైకుడి సమీపంలో అరియకుడిపద్మగం శ్రీ వెంకటేశ పెరుమాళ్ దేవాలయంలో నిత్యపూజకి అలంకరించిన రు 25 వేల విలువగల ఆభరణాలు నిన్నటినుంచి కనుపించటంలేదు.

శుక్రవారం రాత్రి అమ్మవారికి అలంకరించిన సువర్ణకిరీటము, చెవుల కమ్మలు, ఆ మరుసటిరోజు ఉదయం గల్లంతు అయినట్టుని రామ్‌నాడ్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. ఎం. నరసింహన్ చెప్పారు. అర్చకుడు వెళ్లేసరికి గర్భగుడి తలుపులు బారలుగా తెరవబడి ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ నిత్యపూజకి దగ్గరలో మరో విగ్రహానికి అలంకరించబడివున్న రు 40 వేల నగలట్టు తెక్కు చెదరకుండా ఉండటం అందరికీ ఆశ్చర్యంగా వుంది.

దొంగల ఆచూకీ తెలుసుకోటానికి మదురై నుంచి రెండు పోలీసు కుక్కలు రప్పించబడ్డాయి.

ఎస్. యల్. శీలం

మదరాసు, అక్టోబర్ 13: పాండిచేరి లెఫ్టినెంట్ గవర్నరుగా నియుక్తులైన శ్రీ ఎస్. యల్. శీలం, యీ ఉదయం బొంబాయినుంచి యిక్కడికివచ్చి తరువాత కొంతసేపటికి పాండిచేరికి జయబుదురి వెళ్లారు.

గోవధ నిషేధానికి శంకరాచార్య విజ్ఞప్తి

తిరువి, అక్టోబర్ 13: గోవధను నిషేధించవలసినదిగా కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోవులకు పూర్తి రక్షణ యివ్వాలని, ఆయన కోరారు. కొచ్చి, లిరువాన్కూర్, కాశ్మీర్‌లాంటి చెదురుటి సంస్థానాలలో గోవధ నిషేధింపబడ్డదనీ, ఆఖరుకు ముస్లిందేశమైన అఫ్ఘనిస్తాన్ గూడా, కొంతకాలంపాటు గోవధను నిషేధించి వున్నదనీ, శ్రీరంగం పురపాలక సంఘం యిచ్చిన పౌరసన్మానంలో మాట్లాడుతూ శ్రీ శంకరాచార్యులవారు తెలిపారు.

మదరాసు మ్యూజిక్ అకాడమీ

మదరాసు, అక్టోబర్ 13: మదరాసు మ్యూజిక్ అకాడమీ 37 వ వార్షిక సమావేశం, మ్యూజిక్ రోడ్డులోని అకాడమీ ఆవరణలో డిశంబర్ 20 నుంచి 1964 జనవరి 1 వరకు జరుగుతుంది.

సర్కస్‌కు విరాళం

మద్రాస్. అక్టోబరు 12: సినీనటుడు శ్రీ యం. జి. రామచంద్రన్, నటి శ్రీమతి సరోజాదేవి చేరు కడలా సర్కస్‌కు సంతర్పించారు. శ్రీ రామచంద్రన్ రు 10 వేలు, శ్రీమతి సరోజాదేవి రు 5 వేలు సర్కస్‌కు విరాళమునా ఇచ్చారు. సర్కస్ జనరల్ మేనేజరు శ్రీ కె. బాబ్ వారికి స్వాగతము తెల్పారు.

వృత్తుల ఎన్నికలో సలహాల ప్రాముఖ్యం

రాష్ట్రీ ప్రణాళికాశాఖ కార్యదర్శి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 13: పరిశ్రమల అభివృద్ధివంటి చర్యలద్వారా తగు అవకాశాలను చూపగలిగితే దేశజనాభానుచూ ఆందోళన చెందనవసరంలేదనీ, వృత్తుల విషయంలో సలహాలు లభించికపోవటంవల్లనే ఆర్థిక, సామాజిక అశాంతికి దారి ఏర్పడిందనీ రాష్ట్రీ ప్రణాళికలశాఖ కార్యదర్శి శ్రీ నరసింహం నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్టభద్రుల సంఘంలాలాకు సలహాకేంద్రం అధ్యర్యాన "విద్యార్థులకు సలహాలు" అన్న విషయమై జరిగిన గోష్ఠి ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నరసింహం ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరిచేశారు.

ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఏర్పాటైన ఈ గోష్ఠికి రాష్ట్రీ విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభోత్సవం జరిపారు. సమునితమైన వృత్తుల ఎన్నికలో విద్యార్థులకానికి సలహాలు ఇచ్చే కార్యక్రమాన్ని విరివిగా ప్రచారం చెయ్యటం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. అయితే ఈ సలహాలు, సంప్రదాయసిద్ధమైన కట్టుబాట్లు దృష్ట్యా కొన్ని పరిమితులకు లోను కావలసి వస్తుందని హెచ్చరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్రం అధ్యాపకుడు (రీడరు), సలహా కేంద్రం డైరెక్టరు అయిన డా॥ ఇ. జి. పద్మేశ్వరన్ తమ స్వాగతోపన్యాసంలో సలహా కేంద్రం కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్రం ఆచార్యుడుగా పని చేస్తున్న డా॥ జి. ఎస్. బెల్ "విద్యార్థి జీవితంలో సలహాల అవశ్యకత" అన్న విషయమై తాము వ్రాసిన వ్యాసంలో అమెరికాలో సలహా కార్యక్రమం పరిణామాన్ని వివరించారు.

శ్రీ ఎన్. యాదగిరిరెడ్డి (ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్రం అధ్యాపకుడు) "సలహా కార్యక్రమంలో మనస్తత్వ శాస్త్రప్రయోగాల ప్రయోజనం" అన్న విషయమై ఒక వ్యాసం సమర్పించారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో రీడర్‌గా పనిచేస్తున్న డా॥ ఎన్. వి. తీర్థ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఉద్యోగసాధకశాఖ అధికారి శ్రీ వి. వీరరాఘవరావుకూడా ఒక వ్యాసం సమర్పించారు.

గోష్ఠి ప్రారంభసమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర, మనస్తత్వ శాస్త్రశాఖాధిపతి డా. పిహీయుద్దీన్ అధ్యక్షత వహించారు.

"క్రమబద్ధమైన సలహా కార్యక్రమంలో పాఠశాల, గృహం, సలహాకేంద్రం నిర్వహించదగు పాత్రలు"ను గూర్చి తాము వ్రాసిన వ్యాసాన్ని డా. తీర్థ వివరించటంతో గోష్ఠి ముగిసింది.

శాసనపరిషత్తు సభ్యుడు, ఉస్మానియా పట్టభద్రులసంఘం కార్యదర్శి అయిన శ్రీ ఎ. సీతారామరెడ్డి వందన సమర్పణచేశారు.

నిజామాబాద్‌లో స్పిన్నింగ్ మిల్లు

కార్యాలయానికి పరిశ్రమల మంత్రి ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 12: పరిశ్రమలమంత్రి డాక్టరు యం. యస్. లక్ష్మీనరసయ్య బుధవారంనాడు నిజామాబాద్‌లో వెంకటరత్నమాంబా టెక్స్‌టయిల్సు కార్యాలయమును ప్రారంభించారు.

ఈ సందర్భమున మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 14 స్పిన్నింగ్ మిల్లులు పనిచేస్తున్నట్లు నిరుడు 18 కి లైసెన్సు ఇచ్చినట్లు పరిశ్రమలమంత్రి తెలియజేశారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం, ఔషధాల కర్మాగారం ఇతర కర్మాగారాల ఏర్పాటు ఫలితముగా నిరుద్యోగులైన వారికి పనిలభించే అవకాశాలు ఏర్పడుతున్నట్లు చెప్పారు.

వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షోపన్యాసములో ముడిపదార్థాలు పుష్కలంగా వున్నందున ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధికి మంచిఅవకాశాలు వున్నాయన్నారు.

వత్తి పరిశోధనకేంద్ర ప్రారంభించే విషయమై మాట్లాడుతూ బైంసాలో ఒక కేంద్రముపుందని అన్నారు.

జిల్లాసమితి అధ్యక్షుడు శ్రీ పి. హెచ్. హనుమంతరెడ్డి కార్యాలయం ఏర్పాటు చేసినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. శ్రీ రాంగోపాలరెడ్డి పరిశ్రమల కేటాయింపులో ప్రాంతీయ వ్యత్యాసాలు వుండకూడదని చెప్పారు. శ్రీ యం. శ్రీనివాసరావు వందన సమర్పణచేశారు.

ఖండసారి చక్కెర కర్మాగారం ప్రారంభం

పరిశ్రమల మంత్రి సులేమాన్ సర్‌లో హింద్ ఖండసారి చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేశారు.

చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతాలకు వెలువల ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలను ప్రోత్సహించడం చాలా అవసరం అని మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య అన్నారు. వ్యవసాయదార్లకు పౌకర్యాలు కల్పించవలసిందని, రైతుల నుండి భూమిని గుత్తకు తీసుకోవాలని ఫ్యాక్టరీ యజమానులకు సలహా ఇచ్చారు.

చిన్న పరిశ్రమలను, మధ్యతరకము పరిశ్రమలను వ్యాపార రంగానికివదిలి భారీ పరిశ్రమలను ప్రభుత్వము నిర్వహించాలని పరిశ్రమల మంత్రి చెప్పారు. ఖండసారి చక్కెర పరిశోధన కేంద్రమును ఏర్పాటుచేయాలని చెప్పారు.

శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ రాంగోపాలరెడ్డి, శ్రీ గంగాధర్ మాట్లాడారు.

శ్రీ జబర్‌మల్ వందనసమర్పణ చేశారు.

నెల్లూరుజిల్లా ఎన్. జి. ఓ. ల సంఘ కార్యవర్గము

నెల్లూరు, అక్టోబరు 14: నెల్లూరు జిల్లా నాన్‌గెజెటెడ్ సంఘ సమావేశము 1963-64 సంవత్సరానికి క్రింది వారితో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నది: శ్రీయుతులు వి. శ్రీనివాస్ (అధ్యక్షుడు) ఎ. బి. కృష్ణమూర్తి, వెంకటనాయుడు (ఉపాధ్యక్షులు) ఆర్. శ్రీనివాసమూర్తి (కార్యదర్శి), ఎన్. ఎల్లమ్మయ్య, ఎన్. ఎ. సలామ్, కె. రామకృష్ణయ్య (స. కార్యదర్శులు), అబ్దుల్‌ఖాదర్ కోశాధికారి).

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 14: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆరోగ్యం కుదుటపడింది. ఆస్పత్రినుంచి అయన్ను విడుదల చేశారు. అక్టోబరు 15 న ఆయన రేపు స్వగ్రామం ఘంటసాలకు బయలుదేరి వెళుతున్నారు. అక్కడ వారు వారంరోజులు విశ్రాంతి తీసుకుంటారు.

గుడివాడప్రాంతంలో వర్షం

గుడివాడ, అక్టోబరు 14: గుడివ

చైనాసమాధానం ముఖాముఖి చర్చలకు దోహదంకాదు

ఢిల్లీ విమర్శ: కొలంబో ప్రతిపాదనలను బేషరతుగా ఆమోదించాలని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:

చైనాప్రభుత్వం 9-వ తేదీని భారతప్రభుత్వానికి వ్రాసిన సమాధానం ఉభయ దేశాల ప్రధానమంత్రుల సమావేశానికి ఏమాత్రం దోహదమిచ్చేదిగా లేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి గతరాత్రి పేర్కొన్నారు.

తొమ్మిదవతేదీ సమాధానం అక్టోబర్ 13 వ తేదీ ఉదయం వెల్లడి చెయ్యబడింది.

చైనాలేఖ ధోరణి, సంగతులు చూస్తే భారత్-చైనా విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఆసక్తి చైనాకు ఏమాత్రం లేనట్లే లోన్నున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి తన ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా-భారత్ వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలని తాము అభిలషిస్తున్నామని, భారత్ అనవసర పాకులుమాని వెంటనే ముఖాముఖి చర్చలకు ఉపక్రమించాలని చైనా ప్రభుత్వం తమలేఖలో పేర్కొన్నది.

భారత్‌తో వెంటనే ముఖాముఖి చర్చలకు కొలంబో మహాసభ ప్రతిపాదనను ప్రతిపాదికగా చేయడానికి తాము సిద్ధమేనని చైనా చెప్పడం గురించి భారత ప్రతినిధి ప్రస్తావించి చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లై కక్షక భారత్‌లో సంప్రతింపుల పునః ప్రారంభాన్ని నిజంగా కాంక్షిస్తే ముందు ఆయన కొలంబో ప్రతిపాదనను బేషరతుగా పూర్తిగా ఆమోదించాలన్నారు.

శ్రీ చౌ తటస్థ మిత్రరాజ్య షష్ఠకం కృషిని త్రోసిపుచ్చుతూ వున్నట్లయితే ఇతరత్ర ఆయన ఏమని చేసినా కొలంబో ప్రతిపాదనలను కాలదన్నడం, దురాక్రమణ ఫలితాలు అమలవించుతూ వుండడం దాని ఉద్దేశమేనని భావించవలసివస్తుందని చెప్పారు.

న్యూఢిల్లీకి చర్చలకై రావడానికి చైనా ప్రధాని తన సంసిద్ధతను తెల్పడం ఇదేమీ మొదటిసారి కాదన్నారు. కొలంబో ప్రతిపాదనలలో సంబంధంలేకుండా చేసుకోడానికి వీలైన ఎన్నుగడే యిది అని అన్నారు. భారత్‌పై చైనా దురాక్రమణజరిపి పొందిన ఫలితాలను సమ్ముచెయ్యడానికి, శాంతియుత చర్చలకు ప్రతిపదికనేయడానికి కొలంబో ప్రతిపాదనలు ఉద్దేశించిన విషయం పాఠకులకు విదితమే.

విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటనలో ఇంకా యిలా వుంది:

"భారత రాజధానికి రాగలనని చౌ చెప్పకొనడం కేవలం ప్రచారంకోసం జరిగినట్టిది కాక మరేమీకాదు.

"వివిధ స్థాయిలలో లాగు సన్నాహాలు జరగనిదే ప్రభుత్వాధినేతల సమావేశం జరుపజాలరని చేరే చెప్పనవసరంలేదు.

"చైనా లేఖ వార్త, ధోరణి, సంగతులు ఉభయ ప్రధానమంత్రుల సమావేశానికి ఏమాత్రం దోహదకారికావు."

సోవియెట్ రష్యాతో విభేదాలు

చౌఎన్‌లై వ్యాఖ్య

పెకింగ్, అక్టోబర్ 13: చైనా, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీల మధ్య లభ్రిప్రయ భేదాలను పురస్కరించుకొని చైనా, రష్యాలతో విడివిడిగా వ్యవహరించగలమని భావి చేరాలి భంగపాటు తప్పదని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లై నేడిక్కడ పేర్కొన్నారు.

లాయిటర్స్ జనరల్ మేనేజర్ శ్రీ గెరాల్డ్ లాంగ్‌తో జరిపిన గోష్ఠిలో ప్రశ్నలకు శ్రీ చౌ సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

చైనా, రష్యా కమ్యూనిస్టుపార్టీల నాయకుల మధ్య విభేదాల ప్రభావం ప్రభుత్వాల సంబంధాలపై పడగలదా? అని ప్రశ్నించగా "మేమాసమస్యను ఆదృష్టిలో పరికించనే పరికించము" అని అన్నారు.

"సిద్ధాంతంపై మా ఉభయ పక్షాలకూ తీవ్రవాదం చొరగుతున్నమాట నిజమే. కొన్ని అంశాలపై సోవియెట్ రష్యా ప్రభుత్వస్థాయికి కూడా తగుకూడివెళ్ళింది. "మాకు సంబంధించినంత వరకు పార్టీలస్థాయికే వివాదాన్ని పరిమితం చేస్తాము" అని శ్రీ చౌఎన్‌లై అన్నారు.

చైనా ప్రధాని ఇంకా క్రిందివిధంద పేర్కొన్నారు:

"ఉభయ ప్రభుత్వాలమధ్య, ఉభయ పక్షాలమధ్య సంబంధాలు ఇదివరకువలెనే కొనసాగగలవు. ప్రభుత్వాలు సంబంధాలు త్రెంచుకోవలసిన అగత్యం కనిపడదు,

"సోవియెట్ నాయకులే ఈ విషయం సోషలిస్టు రాజ్యాలకు సంబంధించినంతవరకు."

"చైనా రష్యా విభేదాలు పురస్కరించుకొని వాటిలో విడివిడిగా వ్యవహరించవచ్చునని కొందరు భావించారు. వారికి ఆశభంగం తప్పదు.

"కాగా ఏ సామ్యవాద రాజ్యంపైనైనా దురాక్రమణ జరిగితే మొత్తం సోషలిస్టు కూటమిపై దురాక్రమణ జరిగినట్లు యెంచబడుతుంది. దురాక్రమణకు గురి అయిన దేశానికి సహాయపడక తప్పదు. అలా చెయ్యని దేశం సామ్యవాదదేశమే అనిపించుకోదు."

1960 లో సోవియెట్ సహాయం నిలిపివేసినందువల్ల ఇటీవల చైనాకు ఏమైనా ఇబ్బంది కలిగిందా? అన్న ప్రశ్నకు చౌ జవాబిస్తూ "దాని ఫలితాలు లేకపోలేదు" అని ఆయన జవాబిచ్చారు.

సోవియెట్‌రష్యా సహాయం వివరాలు, ఉపసంహరణ వివరాలు ప్రచురిస్తారా? అని అడుగగా "ఈ విషయమై అతిగా మాట్లాడదలచలేదు" అని శ్రీ చౌ జవాబిచ్చారు.

పుట్టకురుపుకు పాలు విరుగుడు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: పాగాకు దమపాకులు సమంటంవల్ల పుట్టకురుపు వ్యాధి ఏర్పడుతుందని సోవియట్ యూనియన్‌లోని కజక్‌జిల్లా పుట్టకురుపు పరిశోధక సంస్థకు చెందిన ఆచార్య ఎన్. ఎన్. నుమ్మనోవ్ తెలియజేశారు.

పాలు ఎక్కువగా వాడటం, పుట్టకురుపుకు విరుగుడనీ, భారతదేశంలో కొన్ని పాలు ఎక్కువగా వాడే గుజరాత్‌లో యీ పుట్టకురుపు వ్యాధి బాధితులు తక్కువగా ఉండటమే దీనికిదృష్టాంతమనీ, విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆచార్య నుమ్మనోవ్ పేర్కొన్నారు.

బెంగుళూరులో ఇండియా కాఫీబోర్డువారు నిర్మించుకున్న ఈ స్వంతభవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ క్రిందటి బుధవారం సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు.

వచ్చేఏడు రష్యాచే చంద్రమండల యాత్ర

మనుష్యుణ్ణి పంపడానికి సన్నాహాలు పూర్తి: గెగారిన్ వెల్లడి

మెక్సికోసిటీ, అక్టోబర్ 13. వచ్చే సంవత్సరంలో చంద్రమండలానికి రష్యా మనుష్యుణ్ణి పంపిస్తుందని సోవియట్ వ్యోమయాత్రికుడు శ్రీ యూరి గెగారిన్ చెప్పినట్లు మెక్సికో వార్తాపత్రిక ఒకటి వ్రాసింది.

1961 నుంచి గూడా రష్యా ఇందుకు సిద్ధంగా వున్నట్లుగూడా శ్రీ గెగారిన్ అన్నారని ఈ పత్రిక తెలియజేస్తున్నది.

"ఈ వ్యవహారంలో రష్యాకు అమెరికా సహయంతో నిమిత్తంలేదు. ఇందుకు అమెరికా ఇంకా సిద్ధంగాలేదు. అయినా ఈ యాత్రకు సంబంధించిన సమాచారాన్ని రష్యా అమెరికా ఒకదాని కొకటి అందజేసుకుంటూ పరస్పర సహకారంకోసం కృషిచేస్తున్నాయి" అని శ్రీ గెగారిన్ అన్నారట.

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయయోగ్యమయిన మహాసభలో పాల్గొనడానికి శ్రీ గెగారిన్ ఇచ్చటకు వచ్చారు. రష్యన్ వ్యోమయాత్రికురాలు కుమారి టెరెస్కోవ గూడావచ్చారు.

మలేసియాకు సుకర్నో ప్రతిఘటన

సైనిక బలప్రయోగానికి సిద్ధపడడం లేదట

లండన్, అక్టోబర్ 13: డాక్టర్ సుకర్నో 'ప్రతిఘటన విధానము' లో ఓడల దొంగతనము కూడా ఒక అంగముగా వున్నట్లు ఇండోనేషియా పడవలు స్వాధీనము చేసుకున్న మలయా పడవలలాలూకు ముగ్గురు జాలర్లు ఇచ్చిన సాక్ష్యాన్నిబట్టి మలయా ప్రభుత్వము నమ్మకానికి వచ్చింది.

ఈ జాలర్లను ఇండోనేషియా పీరదొంగలు మలయా తీరముకు 25 మైళ్ళదూరములో పట్టుకున్నారు. బోటు ఇంజన్‌ను ఊడదీసి విలువగల వస్తువులనుస్వాధీనము చేసుకున్నారు జాలర్లకు జారీచేసిన హెచ్చరికలో అధికారుల ప్రేరణ కనిపిస్తున్నట్లు 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు.

కోస్తాను కాపలాకాసేటంత స్తోమతు మలయా నౌకాదళమునకు లేదు. దూరప్రాన్త సముద్రాలలో బ్రిటిష్ నౌకాదళమును విస్తృతము చేశారు.

మామూలు సైనికశక్తిని వినియోగించి మీతుమీ తేల్చుకునేందుకు సుకర్నో అధ్యక్షుడు సిద్ధంగాలేనట్లు అధికార అంచనాల ద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్ నూతన మంత్రివర్గం

శాఖల విభజన: బక్షీపంథాను అనుసరిస్తామని షంసుద్దీన్

శ్రీనగర్, అక్టోబర్ 12: కాశ్మీర్ ప్రధాని శ్రీ షంసుద్దీన్, నూతన మంత్రివర్గం పదవీ స్వీకారం చేసినతరువాత ఆయా మంత్రులకు కేటాయించిన శాఖలను ప్రకటించారు.

శ్రీ షంసుద్దీన్ స్వయంగా, మామూలు పరిపాలన విషయాలు, కాబినెట్ వ్యవహారాలు, సాంకేతిక శిక్షణ, శాంతిభద్రతలు. సైనిక పోలీసు, ప్రణాళిక, గణాంక విషయాలు, పరిశ్రమలు, వాణిజ్యము, సమాచార ప్రచార శాఖలను నిర్వహిస్తారు.

శ్రీ డి. యన్. మజీన్, వెనుకటి మంత్రివర్గంలో మాదిరి ఆర్థికశాఖనే వ్యవహరిస్తారు. న్యాయ, న్యాయవివారణ శాఖలుగూడా ఆయనవే యివ్వబడ్డాయి.

శ్రీ హర్బన్స్ సింగ్, అజాద్, విద్యా మంత్రిగా వుంటారు.

శ్రీ మహమ్మద్ ఆయూబ్ ఖాన్, రోడ్లు, భవనాలు, గృహనిర్మాణము, రవాణా వినోద యాత్రాశాఖలను నిర్వహిస్తారు.

ఆహార వ్యవసాయశాఖలు పీర్ జియాసుద్దీనుకు కేటాయించబడ్డాయి. ఇంకా ఆయన సహకార, సమాజ అభివృద్ధి జాతీయ విస్తరణ శాఖలనుగూడా చూస్తారు.

కుషక్‌బకులా వెనుకటి మాదిరి లిడక్ వ్యవహారాలనే నిర్వహిస్తారు.

క్రిందటి మంత్రివర్గంలో శ్రీ షంసుద్దీన్ నిర్వహించిన రెవెన్యూశాఖను శ్రీ మనోహర్ నాథ్ కౌల్‌కు అప్పగించారు. నిర్వాసుల లస్తీపాస్తుల వ్యవహారాలను గూడా ఆయనే చూస్తారు.

శ్రీ భగత్ చజ్జారామ్ సాంఘిక సంక్షేమ సహాయ మంత్రిగాను, శ్రీ అమర్‌నాథ్ శర్మ, ఆరోగ్య, జైళ్ళశాఖ సహాయమంత్రిగాను. మీర్ గులామ్ మహమ్మద్ నీటివనరులు, విద్యుచ్ఛక్తిశాఖ సహాయమంత్రిగాను, కన్వర్ సాగర్ సింగ్, స్థానిక స్వపరిపాలనశాఖ సహాయమంత్రిగాను పేర్కొనబడ్డారు.

శాఖల విభజన అనంతరం, ప్రధాని శ్రీ షంసుద్దీన్, మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతూ బక్షీగులాం మహమ్మద్ నిర్వహించిన పనిని కొత్తప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు: తాము ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మన్నారు.

బక్షీ వీడ్కోలు

బక్షీగులాం మహమ్మద్ వీడ్కోలు ప్రసంగంచేస్తూ తమ ప్రధాని పాయామురో తమతో సహరించి పనిచేసిన వారందరికీ అభినందనలు తెలిపారు.

అంగోలా ప్రవాస ప్రభుత్వం

అరబ్ రిపబ్లిక్ పరిగణన

కైరో, అక్టోబర్ 13: హోల్డెన్‌రాబర్టో నాయకత్వంలో పనిచేస్తున్న అంగోలా ప్రవాస ప్రభుత్వాన్ని గుర్తిస్తూ సంయుక్త అరబ్ రిపబ్లిక్ వీడొక ప్రకటన చేసింది.

పోర్చుగల్‌నుంచి అంగోలా విముక్తికి దోహదం కలిగించే ఎలాంటి చర్యలకైనా తన తోడ్పాటు వుంటుందనికూడా అరబ్ రిపబ్లిక్ హామీ ఇచ్చిందని విదేశాంగశాఖ ప్రకటించింది.

10 నెలలలో 4500 ట్రక్కులు, జీపులు ఉత్పత్తి

భారత్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఘనత

న్యూఢిల్లీ, అక్టోబరు 13: దేశంలోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు గడచిన 10 నెలల్లోను ట్రక్కులనుగాని, జీపులను గాని మొత్తం 4500 దాకా ఉత్పత్తి చేశాయి. అసలు ఇంతవరకు ఈ ఫ్యాక్టరీలలో 9 వేలు దాకా జీపులు, ట్రక్కులు ఉత్పత్తి అయినాయి.

1959 లో ప్రధానమంత్రి జబ్బల్‌పూర్‌లోని "గన్‌కారేజి ఫ్యాక్టరీ"లో ఈ జీపుల ట్రక్కుల ఉత్పత్తి కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేశారు. సైన్యం అవసరాలకోసం ఇవి నిర్మించబడుతున్నాయి. ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ మోటారుల్లను నిర్మిస్తున్నదేశంలో పెద్ద కర్మాగారాలలోని మూడవదిగా పేర్కొనబడుతున్నది.

ఇందులో ఇప్పుడు పశ్చిమజర్మనీ సహకారంతో 'శక్తిమాన్' ట్రక్కులు జపాన్ సహకారంతో "కిస్సాన్" ట్రక్కులు నిర్మించబడుతున్నవి.

బందరు హిందూ మాతా బాల సమాజం ధర్మాదాయ చట్టం వర్తింపుపై ఉత్తర్వు

హైదరాబాదు, అక్టోబరు 13: బందరులోని "హిందూ మాతాబాల సమాజం" ధర్మసంస్థకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ చట్టాన్ని వర్తింపజేయడానికిగాను రాష్ట్రప్రభుత్వం ప్రాథమికమైన నోటీసును అక్టోబరు 10 వ వెలువడిన గెజెట్‌లో ప్రకటించబడింది.

ఇందును గురించి ఏ మన్నా చెప్పకోవలసి వుంటే, ఆ చెప్పకోదలచినవారు రెండు వెలలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వితీయ కార్యదర్శికి, ఆ చెప్పదలచినదానిని చెప్పకోవచ్చు.

సమాజంయొక్క నిర్వహణలోపాలకవర్గం తగు శ్రద్ధ చూపించడంలేదు. గనుక ఈ చర్య అవసరం ఉత్పన్నమయినట్టు, గెజెట్‌లో పేర్కొనబడింది.

JEYRAD RADIO
ALL TRANSISTOR
అన్ని విశేష సమయాల్లోను



మోడల్ TR 83P
8 ట్రాన్సిస్టర్స్ 3 బ్యాండ్లు
ధర రూ. 375
MANUFACTURED BY:
Jeyrad Electronic Industries,
38, MINT STREET, MADRAS-3.

పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు డివిజను, నెల్లూరు వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా యీ క్రింద నుదహరించిన బకింగ్‌హాము కాలువ కట్టమీద యుండు గవర్నమెంటు చౌకచెట్లు 6-11-63 వ తేది సా॥ 3 గంటలకు కావలిలో బకింగ్‌హాం కాలువ అసిస్టెంటు యింజనీరువారి కార్యాలయమువద్ద బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు నెల్లూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి కార్యాలయము వద్దగాని, బకింగ్‌హాం కాలువ అసిస్టెంటు ఇంజనీరు, కావలి వారి కార్యాలయము వద్దగాని అన్ని పని వేళలయందును తెలుసుకొనవచ్చును.

సరుసంఖ్య	వివరములు		సుమారు టన్నులు
(1)	మై 118/0 to 120/0	...	581
(2)	మై 120/0 to 121/0	...	277
(3)	మై 129/0 to 139/0	...	105
(4)	153/3 to 154/5	...	1040
(5)	149/4 to 150/6	...	870
(6)	పెన్నూరు నార్తుపొల్లుకట్టమీద 0/0 to 0/3 మధ్యయుండు		22
(7)	గుండ్లకమ్మ పొల్లుకట్టమీద యుండు	...	148
(8)	లింగంపేరు పొల్లుకట్టమీద యుండు	...	37
(9)	రామాయపట్నం రహదారి బంగళా ఆవరణములో యుండు		7

నెల్లూరు డివిజను, నెల్లూరు.

(సం) బి. అచ్యుత రామ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, పి.డబ్ల్యు.డి.



దిట్టమైనప్పటికి మెత్తని ఈ బట్ట స్కూలు యూనిఫారమ్‌లు, ట్యూనిక్‌లు, స్కర్టులు మరియు షార్టులకు పెరుగుతూన్న అవసరాలను తీర్చడానికి ప్రత్యేకముగా డిజైను కావింపబడినది.
ది బెంగుళూరు మిల్స్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23 బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి

మద్రాసు సెంట్రల్లో ఆంధ్ర పోలీస్ ఉద్యోగి అరెస్టు

మదరాసు, అక్టోబరు 13: ఈ ఉదయం సెంట్రల్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలోవున్న టికెట్ కలెక్టర్లమీద చెయి చేసుకొని వారు తమవిధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించకుండా అవరోధం కల్పించారనే ఆరోపణపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఒకరిని అరెస్టు చేశారు.

సాయుధ రిజర్వు పోలీసుకు చెందిన యీ సబ్ ఇన్‌స్పెక్టర్ పేరు చామికుట్టి వయస్సు 40 సంవత్సరాలు. ఆయన, భార్య ముగ్గురు పిల్లలతో మంగుళూర్ మెయిల్‌లో ఒకచోట నుంచి పరాయిపోతూ యీ ఉదయం సెంట్రల్‌లో దిగారు.

ఆయనవద్ద రెండు టికెట్లుమాత్రమే-తనకు, భార్యకు-ఉన్నట్లు తెలుస్తున్నది. టికెట్ కలెక్టరు మూడేళ్ళపైబడ్డయిద్దరు పిల్లలకు టిక్కెట్టు చూపించమని అడుగగా పోలీసు ఉద్యోగి, ఆ టికెట్ కలెక్టరుమీద, యిందులో బోక్సం చేసుకున్న ఆయన సహోద్యోగిమీద చెయ్యిచేసుకున్నట్లు ఆరోపించబడ్డది.

సెంట్రల్ స్టేషన్ రైల్వే పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అయ్యర్, చామికుట్టిని నిర్బంధంలో వుంచారు. భారత శిక్షాస్మృతిలోని 353 వ సెక్షన్‌కింద (ప్రభుత్వోద్యోగిపై తెయ్యిచేసుకొని ఆ విధంగా ఆయన విధి నిర్వహణకు అవరోధం కల్పించటం) అభియోగం నమోదుచేశారు.

చూడ ముచ్చటయినది
కాల్చుటకు నాణ్యమైనది
ఎంబెసీ
మీకు
పూర్తి సంతృప్తి నిచ్చును!
● ప్రతి ప్యాకెట్టు ఫ్యాక్టరీ తాజాగా మండును
● ప్రతి సిగరెట్టు ఉత్తమమైన వర్జీనియా పొగాకు కలిగి యుండును
● సునాయాసముగ పొగ పీల్చవచ్చును
20 సిగరెట్లు 50 నయాపైసలు
10 సిగరెట్లు 25 నయాపైసలు
2 సిగరెట్లు 5 నయాపైసలు

ప్రతి ఎంబెసీ ప్యాకెట్టుపైనున్న నక్షత్రము గుర్తు
ప్రఖ్యాత తయారు. వి. & హెచ్. ఓ. విల్స్‌వారి నాణ్యతకు గ్యారంటీ.
IWTE 232 A&B




అందమైన
డిజైను
సాటిలేని ఇంజనీరింగు
నైపుణ్యం
టేబిలింగ్
భారతదేశంలో ఎంతో ప్రజాదరణ పొందిన పంకాలు
తీర్చిదిద్దిన ఆకారం. ఇబ్బంది లేకుండా పనిచేస్తాయి. వాడుటకయ్యే ఖర్చు చాలా తక్కువ - ఇవేకాదు. ఇంకా అనేక మంచి లక్షణాలున్నాయి. నేడు ఓరియంట్ పంకాలు పెక్కిరి ప్రకారణ పొందుట కిదే కారణం.

ఆల్‌పర్సన్
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా-11
ఓరియంట్
డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 20, ఎస్ప్లనేడ్ ఈస్ట్, మద్రాసు-1. ఫోను: 23610 & 23444. తంతి: ORDIST; పీరూస్టార్ ఫీచర్స్ లిమిటెడ్, కె.కె.రోడ్, మదురై-9. ఫోన్: 70272. తంతి: DEALHIND.
A&P/OGI-29

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ బహుళ త్రయోదశి

1963సం॥ అక్టోబరు 15 మంగళవారం మం॥ త్రయోదశి ప. 2-37; ఉ. ఫ. రా. 2-28; వర్జ్యం ప. 8-15 ల 9-59 కు.

బ॥ చతుర్దశి అక్టోబరు 16 బుధవారం బు॥ చతుర్దశి సా. 4-15; హస్త ప. 4-47; వర్జ్యం ప. 11-41 ల 1-26 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరమరణము పరమధర్మపథముం కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ బహుళ త్రయోదశి మంగళవారం

పాత పాట

సరిహద్దు వివాదంపై భారత ప్రభుత్వం ఏప్రిల్, 3, సెప్టెంబర్ 6 తేదీలలో వ్రాసిన లేఖలకు చైనా ప్రభుత్వం ఇప్పుడు పంపిన సమాధానంలో గాని, రాయిటర్ జనరల్ మేనేజర్‌కు చైనా ప్రధాని చౌఎన్‌లై ఇచ్చిన ఇంటర్వ్యూలోగాని ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారమవడానికి తోడ్పడే ఒక్క కొత్త అంశంకూడా లేదు. పాడి నదే పాటగా వెనుకటి వాదాలనే వల్లించడం, తప్పంతా భారతప్రభుత్వానిదే అంటూ అక్రమ ఆరోపణలను పునశ్చరణ చేయడం మినహా వేరేమీ కన్పించదు. చైనా ప్రభుత్వ సమాధానము, చౌ ఎన్ లై ఇంటర్వ్యూ, విషయాన్ని బట్టి ముఖ్యంగాకపోయినా, అని ఈ సమయంలో వెలువడటమే విశేషం.

భారత చైనా సరిహద్దు వివాదం పరిష్కారమయ్యేందుకు తిరిగి సమావేశమై తమ ప్రయత్నాలను కొనసాగించాలని కొలంబో రాజ్యాలు అనుకుంటూ ఉండగా మరోవైపు సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావోలు ఈ సమస్యపై కైరోలో చర్చలు సాగిస్తూండగా ఇంతవరకూ కొలంబో ప్రతిపాదనలు ఆధారంగా చర్చలు ప్రారంభం కాకపోవడానికి భారత దేశమే బాధ్యురాలని నిందిస్తూ, ఇప్పటికీ చర్చలకు తాము సిద్ధమేనని బుకాయిస్తూ తప్పుకిప్పిపుచ్చుకుంటే ప్రచారరీత్యా ఒక ప్రయోజనాన్ని సాధించినట్లవుతుందని చైనా ఉద్దేశ్యం. అంతేగాక కొలంబో ప్రతిపాదనలను తాము పూర్తిగా ఆమోదించలేమని, ఆ ప్రతిపాదనలకు కొలంబో రాజ్యాలు ఇచ్చిన వివరణలను సరితులుగా పెట్టుకుని భారతప్రభుత్వం పట్టుబడుతున్నందువే చర్చలు ప్రారంభంకావడంలేదని మరోమారు స్పష్టంచేస్తే, కొలంబో రాజ్యాలు ఆ వివరణలను ఉపసంహరించు కోనడమూ లేక తమకు సంస్పష్టంగా ఉండే కొత్త ప్రతిపాదనలను కూడా పంపడమో చేస్తాయన్నదురాశ కూడా ఇందులో ఇముడివుంది.

భారత్‌పై చైనా ఎంతటి దుష్ప్రచారం జరిపినా, ఎన్ని అపవాదులు మోపినా, ప్రపంచదేశాలు ఆమోదించి నిస్సహాయకూడా కన్పించు స్థితి దాపరించింది. సరిహద్దు వివాదంలోగాని, కొలంబో ప్రతిపాదనల విషయంలోగాని భారతవైఖరి అందరి ప్రశంసలకు పాత్రమైంది. లడక్‌లో వెనుకటి దురాక్రమణ తాలూకు 14 వేల చతురపు మైళ్లు చైనా అధీనంలో మిగిలిపోయి వున్నప్పటికీ కొలంబో ప్రతిపాదనలను భారత ప్రభుత్వం పూర్తిగా ఆమోదించింది; చైనాకూడా అలా ఆమోదించే ఎడల చర్చల సంసిద్ధమని అనేక పర్యాయాలు స్పష్టంచేసింది. ఏప్రిల్ 3వ తేదీన భారతప్రభుత్వంచైనాప్రభుత్వానికి పంపిన లేఖలో (1) చైనా ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా కొలంబో ప్రతిపాదనలను సంపూర్ణంగా ఆమోదించాలని, (2) కొలంబో ప్రతిపాదనలలో పరిశీలనకు రాకుండా ముఖాముఖి చర్చలకు వదిలివేయబడిన అంశాలను చర్చించి ఒక సమాధానానికి రావడానికి అధికారులస్థాయిలో మంతనాలకు ఒప్పుకోవాలని, (3) యుద్ధవిరమణకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిగా అమలు జరపాలని, (4) సంప్రదింపులకు అనువైన వాతావరణం సృష్టించాలని సూచించింది. వీలైతే సరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు, లేదా ఉభయులకు అంగీకారయోగ్యమైన పెద్దమనుష్యుల పరిష్కారానికి నివేదించవచ్చుననికూడా ప్రతిపాదించింది. ఇంత సమంజంగా ఉన్న ఈ సూచనలు శాంతియుత సంప్రతింపులకు ఆటంకమైన షరతులంటూ చైనా తిరస్కరించిందంటే, తన దురాలోచనకు ఇవి అనుకూలంగా లేవని తప్ప వేరేమీకాదు.

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించి నట్లయితే, చైనా సైన్యాలు తూర్పున మెక్ మాహన్ శ్రేణి అవతలకు, లడక్‌లో 20 కిలోమీటర్ల వెనుకకు వెళ్లడమేగాక భారతసైన్యాలు నీఫాలో సరిహద్దువరకు రావడానికి, లడక్ నిస్సైనిక మండలంలో పౌర చౌకీలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుకల్పించాల్సి వస్తుంది. దురాక్రమణ ఫలితాన్ని భుక్తం చేసుకోవాలన్నదే చైనా లక్ష్యంగనుక, తమంతతాముగా చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలను సైతం ఉల్లంఘించి ఇటు నీఫా, అటు లడక్ ప్రాంతాలను తమ కావుదారీకింద పెట్టుకుని భారతసేన అడుగు కదిపితే చెబుతీయడానికి భారీఎత్తున సైన్యాలను సమీకరిస్తోంది. ఇక అంతర్జాతీయ న్యాయ స్థానం తీర్పుకు లేదా పరిష్కర్తలకు వివాదాన్ని నివేదిస్తే తమ బండారం బయటపడి దురాక్రమణ బుజువు అవుతుందనుకు, 'ఇది నీదవుతుందా' అని చైనా తిరస్కరించడంలో ఆశ్చర్యంలేదు.

చైనాధోరణి ఇలా ఉండగా ఇప్పుడు శ్రీ చౌ ఎన్ లై నెహ్రూతో ముఖాముఖి చర్చలకు ఢిల్లీ రావడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఆయన ఇలా చెప్పడం ఇది రెండో సారో మూడో సారో. సరిహద్దు వివాదానికి సంబంధించి ప్రాథమికమైన ఏర్పాట్లు జరిగి అధికారుల స్థాయిలో వివాదాంశాల సంగతి తేలనిదే, ఫలానా విధంగా పరిష్కారం సాధ్యమని స్థూలంగా గోచరంకానిదే అగ్రనాయక సమావేశం వల్ల లాభం లేదు. అంతు వల్ల మంచికన్నా చెడు ఎక్కువ జరుగుతుంది. ఆ సంగతి లోగడ భారత ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పేఉంది. అయినా, శ్రీ చౌ-ఎన్-లై నెహ్రూతో చర్చలకు సిద్ధమని పదేపదే చెబుతూ ఉండటం, తగుదాసు శాంతంగా తేల్చుకోడానికి తామెంతో ఆత్రపడుతున్నట్లు నటించడమే.

ఏమైనా చైనా ప్రభుత్వ తాజా సమాధానంవల్ల, చైనా ముండి వైఖరిలో ఏమాత్రం మార్పురాలేదనికొలంబో ప్రతిపాదనలపట్ల తమ అభ్యంతరాలను ఉపసంహరించుకొంటామని తమ ప్రధాని సర్రీతో చైనా వారు చెప్పినట్లు ఇటీవల నాసర్ అన్నమాటలకు ఆధారం లేదని తేలిపోయింది. ఇక కొలంబో రాజ్యాల ప్రయత్నం ఏమాత్రం ముందుకు సాగుతుందో చూడాలి. భారత ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ చైనా కొత్త దురాక్రమణ అంతమై చైనాసైన్యాలు 1962 సెప్టెంబర్ 8 వ తేదీ స్థావరాలకు మరలిపోయి, ఆ ప్రాంతం భారత అధీనంలోకి రానంతవరకూ చర్చలు పొసగవు.

బి.ఇడి. శిక్షణపొందుతున్న టీచర్ల జీతాల సమస్య

వెంటనే పరిశీలించగలమని రాష్ట్ర విద్యామంత్రి హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 13

బి. ఇడి. శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు జీతాలు, కొత్తవారికి ఉపకార వేతనాలు ఇచ్చే సమస్యను వెంటనే పరిశీలించగలమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు హామీ ఇచ్చారు.

బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో బి. ఇడి. విద్యార్థులసంఘానికి, హిందీపండితులసంఘానికి జరిగిన ప్రారంభోత్సవసందర్భంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ హామీ ఇచ్చారు.

మూడవ పంచవర్ష ప్రణాళిక కేటాయింపులలో కోతకు గురియైన రు 6 కోట్లను పునరుద్ధరింపజేసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం గట్టిగా కృషిచేస్తుందనీ, ఈ కోతమూలంగా విద్యావిస్తరణకార్యక్రమాలకు ఆటంకరాయంకరిగిందనీ శ్రీ రాజు చెప్పడించారు. నాలుగవ పంచవర్షప్రణాళికక్రింద తలపెట్టే విద్యావిషయకకార్యక్రమాల విషయమై సలహా ఇచ్చేందుకు ఒక పరిశీలకబృందం ఏర్పాటైందనీ, ఈ బృందం అక్టోబరు 25వ తేదీన హైదరాబాదులో సమావేశంకాగలదని తెలియజేశారు.

తెలంగాణాసమస్యలను వివరించటంలో ప్రాంతీయసంఘం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, దీనివల్ల ఆంధ్రప్రాంతానికి కూడా ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘం వ్యక్తంచేసిన అభిప్రాయాలు ప్రభావం ఉభయప్రాంతాలలోని ఉపాధ్యాయులమీద ఉంటుంది కాబట్టి ప్రభుత్వం వాటికి ఎంతో ప్రాముఖ్యం ఇస్తుందన్నారు. ఈ ఉపాధ్యాయశిక్షణ కళాశాల చక్కగా పనిచేస్తున్నందుకు శ్రీ రాజు అభినందించారు.

సభాప్రారంభంలో కళాశాల ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి టి. ఎం. యుజ్దానీ నివేదిక సమర్పిస్తూ, విద్యార్థుల వసతిగృహాన్ని, ఆటస్థలాన్ని, పరిశోధనాసదుపాయాలను ఏర్పాటుచేయవలసిన అవసరతను వివరించారు.

బి. ఇడి. విద్యార్థులసంఘం కార్యదర్శి శ్రీ బి. రామాధార్, హిందీ పండితులసంఘం కార్యదర్శి శ్రీ ఎ. పాండురంగం స్వాగత పత్రాలు సమర్పించారు.

బి.ఇడి. విద్యార్థులసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ బి. భీమయ్య వందనసమర్పణం చేశారు.

సభకు శాసనపరిషత్తు సభ్యులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, పి. నరసింగరావు, విద్యాశాఖ సంయుక్త డైరెక్టరు డా. సి. బి. రావు, విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. జగన్నాథం, ప్రభృతులు కూడా హాజరయ్యారు.

ఉపాధ్యాయులకు గృహ వసతులు

సహకార సంఘం స్థాపనకు ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 13: ఉపాధ్యాయులకు గృహవసతులు సమకూర్చేనిమిత్తం ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడాన్ని గురించిన వ్యవహారాన్ని పరిశీలించేందుకు నగర ఉపాధ్యాయ సంఘంవారు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఉపసంఘంలో శ్రీయుతులు ఎన్. వి సుబ్బారావు, వామనరావ్ అంజట్టి, జి. రాములు, పి. అనంతరాజానాం, ఎన్. వెంకటేశ్వర రావు సభ్యులు.

టి. టి. కె. ప్రకటనకు వాణిజ్యవర్గాల హర్షం

న్యూఢిల్లీ, అక్టోబరు 12: బుణ ప్రదానం విషయంలో ఎస్టేట్‌జనులో రిజర్వు బ్యాంకు ఉదారంగా వ్యవహరించగలదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గతరాత్రి రేడియో ప్రసంగంలో యిచ్చిన హామీ పట్ల ఆర్థిక, వాణిజ్యవర్గాలు హర్షం వ్యక్తం చేసినవి.

సమ్యవాద వ్యవస్థలో వ్యక్తి శక్తిని అణచరాదని పైగా ఉయుకు ప్రోత్సహిమ్పాలని శ్రీ కృష్ణమాచారి చేసిన ప్రకటన భాగాన్ని పారిశ్రామికవేత్తలు ప్రత్యేకంగా మెచ్చుకొంటున్నారు.

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భారత్‌రామ్ టి. టి. కె. ప్రకటన విజ్ఞమైనదని, ఇక ఆలయన మాటలను చేతలలో మాపించబోతున్నారని తా మూహిస్తున్నట్లు తెలియజేశారు.

ధరల విధానంవల్ల పారిశ్రామికులు తమ సంస్థలను విస్తరించ వెయ్యలేకుండా వుండేలా నియమమైనకూడా లభించగలదని శ్రీ టి. టి. కె చెప్పడం మిక్కిలి హర్షదాయకమని శ్రీ భారత్‌రామ్ అన్నారు.

ఆర్థికమంత్రి తీసుకోగల చర్యల వల్ల దేశ విదేశ పారిశ్రామికులు ఆత్రంగా ఎదురు చూస్తున్నారన్నారు.

ఒకటి రెండునెలల్లో చర్య

శ్రీ కృష్ణమాచారి నిన్నరాత్రి రేడియో ప్రసంగంలో వాగ్దానం చేసిన సింహావలోకనం ఒకటి రెండునెలల్లో జరుగగలదనీ, ఆ వెనువెంటనే కొన్నిసహాయ కార్యక్రమాలు అమలుకు రాగలదని అనుకొంటున్నారు.

ప్రతిభావంతులైన పేదవిద్యార్థులకు మరికొన్ని ఉపకార వేతనాలను టి. టి. కె తంపెట్టారనికిక్కిపోనులకు సాయంచెయ్యడం ముదుసలులకు పెన్షన్ ఏర్పాట్లువంటివి కూడా ఆయన తలపెట్టారని అనుకొంటున్నారు.

కాంగ్రెస్‌వాదులకు సైనిక శిక్షణ

పంజాబ్ ముఖ్యమంత్రి పథకం: వ్యవసాయోత్పత్తిలోగూడా తరిఫీదు

చండీఘర్, అక్టోబరు 13: పంజాబ్ కాంగ్రెసు వాదులలో 16—60 వయస్సుల మధ్యవున్న వారందరికి నిర్బంధ సైనికశిక్షణ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సమావేశంలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

"నాకు ఇప్పుడు 63 ఏళ్ళు. అయినా నేనుగూడా ఆ శిక్షణపొందుదును" అన్నారు.

కాంగ్రెస్ సంఘం సమావేశం పూర్తి అయినతరువాత రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భగత్ యాలక్ష్మ పత్రికా విలేకరులతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని గూర్చి వివరిస్తూ అంచెవారీగా కాంగ్రెసువాదులకు జాతీయ రక్షణలో శిక్షణ ఇప్పించబడుతుందని ఇట్లా శిక్షణ ఒక్కొక్క బృందంలో ఒక సమర్థ సభ్యుడు, 30 మంది ప్రాథమిక సభ్యులు వుంటారని, ఈ విధంగా బృందాలు బృందాలుగా కాంగ్రెస్ సభ్యులందరికీ ఈ శిక్షణ లభిస్తుందని చెప్పారు.

అంతేగాక వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిచేసే పద్ధతులలో గూడా కాంగ్రెస్ సభ్యులకు, ముఖ్యంగా గ్రామాలలోని కాంగ్రెస్ సభ్యులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ 1½ నెలపాటు జరుగుతూ వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ తెలియజేశారు.

ఇట్లా పౌనిక శిక్షణను, వ్యవసాయోత్పత్తిని అధికం చేసే పద్ధతులలో తరిఫీదును పొందిన కాంగ్రెస్ సమర్థ సభ్యులు ఎవరన్నా వుంటే, వారిని ఎప్పుడు కాంగ్రెసులో సభ్యులుగా వున్నట్లే మనకట్టారు.

మోటారుకార్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: ఉగుమతి చేయబడిన 63 మోటారుకార్లకు తప్పక అందిన టెండర్లు, టెండర్‌దారులు లేదా వారి ప్రతినిధులు సమక్షంలో సోమవారం నాడు తెరువబడతాయని ప్రభుత్వ వ్యాపారసంస్థ ప్రకటించింది.

ఈ టెండర్లను రహస్యంగా తెరవాలని యీసంస్థ ఇంతకుముందు నిశ్చయించివుంది.

చేనేతనిధుల సద్వినియోగమార్గాలు

ప్రతిరోజూ ఏ పత్రిక జూచినా సహకారోద్యమాన్ని ప్రోత్సహించాలని, అన్ని రంగాల్లో సహకార సంఘాలు స్థాపించాలని ఢిల్లీ నుండి రాష్ట్రం వరకు మంత్రుల ఉపన్యాసాలు, కేటాయించిన డబ్బు చాలడంలేదు ఇంకా కొన్ని కోట్ల రూపాయలు మాకు యివ్వండి అని సహకారోద్యమ నాయకుల గంభీరోపన్యాసాలు ప్రకటింపబడుతూ ఉంటాయి. వీరి ఉపన్యాసాలు చదువుతూ ఉంటే సహకారోద్యమంలో ఉన్న మంచి చెడ్డలు రెండింటిని పరిశీలించి యీ గంభీరోపన్యాసాలు చేస్తున్నారో లేక సహకారోద్యమం వృద్ధి చెందినా, దిగజారినా మాకేమీ సంబంధంలేదు, ప్రభుత్వ ధనాగారాల్లో నుండి డబ్బు తీసుకొని ఖర్చు చేయడమే మా ఉద్దేశ్యమని మాట్లాడుదున్నారో తెలియడంలేదు.

సహకార వ్యవసాయరంగం, సహకార చేనేతరంగం వగైరా వగైరా సహకార సంస్థల చరిత్రలు పరిశీలించి సహకార సంస్థల రిజిస్ట్రార్లు యిచ్చిన రిపోర్టులన్నవి. వాటిని ఒకసారి పరిశీలిస్తే యీ సహకారోద్యమంలో నూటికి ఎన్ని సంస్థలు నష్టంలేకుండా నడుస్తున్నవో మనకు విశదం కాగలదు. అసలు యీ లోపం ఎక్కడున్నది ? కొంతమంది యీ సహకారోద్యమాన్ని గురించి గంభీరోపన్యాసాలు చేయడం, అందులో అధికారం వచ్చి, కళ్ల ఎదుట నిధులు, మోటారుకార్లు, నౌకర్లు, చుట్టూ తిరిగే మాస్తాలూ వీళ్లను చూస్తుండగానే ఉపన్యాసంలో చెప్పిన మాటలను పూర్తిగా మర్చిపోవడం, సహకార ధనాగారానికి వస్తగా ఒక ప్రక్క నుండి చిన్న ధరను పెట్టి దానిని జేబుల్లోకి పట్టించడం (క్షమించాలి, బుద్ధిమంతులైన వారికి యీ మాటలు వర్తించవు) జరుగుతున్నది. అందువల్ల కొన్ని కొన్ని సహకార సంస్థల్లో ఎంత వ్యాపారం జరిగినా లాభాలు రావు. కొన్ని సంస్థలు అసలు మూతపడిపోవుచున్నవి.

ఉదాహరణకు ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం సంగతి కొంచెం విచారిద్దాము. దీనికి కోట్ల కొంది రూపాయల నిధులున్నవి. ప్రతి పంచవర్ష ప్రణాళికలోను కోట్లకొంది రూపాయలు పొందుతూ ఉంది. ప్రచారమునకు కావలసిన సదుపాయములున్నవి. గవర్నమెంటులో అన్నివిధాలా పలుకుబడి ఉన్నది. సహకారమే ప్రధానోద్దేశముగా యీ సంఘం నిష్కల్మషంగా పనిచేస్తూ ఉంది. కాని దీనిలో లాభాలు చూస్తే చాలా విచిత్రంగా ఉంటుంది.

ఈ సంఘం తనయొక్క లదీన అమ్మకపు డిపోల ద్వారా 1953 సం॥ మొదలు 1959 సం॥ వరకు 3 కోట్ల 89 లక్షల 49 వేల రూపాయలు విలువగల సరుకులు అమ్మినా 1959 వరకు సదరు సహకార సంఘానికి వచ్చిన లాభం 16 వేల (పద పాలువేల) రూపాయలు మాత్రమే. అరు సంవత్సరాల్లో సుమారు నాలుగు కోట్ల రూపాయల అమ్మకంమీద పదహారు వేల రూపాయలు లాభం వచ్చిందంటే సహకారోద్యమంలో ఉన్నది "సహకారమా" లేక "కాదనా" అనేది వూహించుకోవాలి.

సుమారు 25 వేల రూపాయలు పెట్టుబడితో చేనేత వస్త్ర వ్యాపారం చేస్తూవున్న వ్యక్తులు ప్రతి సంవత్సరం సుమారు 3 వేలు మొదలు 4 వేల రూపాయిల వరకు లాభం గడిస్తూ ఉన్నారు. అనగా 6 సంవత్సరాల కాలంలో 18 వేలు మొదలు 24 వేల రూపాయిల వరకు లాభం పొందేవారున్నారు. ప్రభుత్వ సహాయం ఏవిధంగానూ లేని ఒక్క వ్యక్తి, ఒక మహాసంస్థ ఎంత లాభం తీస్తున్నదో అంత లాభాన్ని గడిస్తూ ఉన్నాడు. దీనినిబట్టి సహకార సంస్థల రహస్యం మనకు అర్థమవుతూ ఉంది.

చేనేత పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వం యిచ్చే డబ్బు చాలడంలేదని ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగవచ్చు, తప్పులేదు. కాని ప్రభుత్వం యిచ్చే డబ్బును, కలుగజేసే సౌకర్యాలను సద్వినియోగం చేస్తున్నామో లేదో ఆలోచించుకోవాలి. ఆంధ్ర శాసనసభలో సుమారు 2 సంవత్సరముల క్రితం చేనేత సమస్యలపై ఒక మంత్రికి, ఒక సభ్యునకు జరిగిన వాదోపవాదములే ఇందులో కొంత వరకు సాక్ష్యం.

శ్రీ
జి. కోటయ్య
[ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు]

ఎల్లప్పుడు ప్రభుత్వముయొక్క సహాయముపై ఆధారపడి యుండుట చేనేత పరిశ్రమకు అంత మంచిది కాదు. ప్రభుత్వమునుండి సహాయము కోరుటకు ముందు చేనేత సహకార రంగములో గల లోటుపాటులను సరిచేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి నాకు తోచిన క్రింది సూచనలు చేయడమైనది :

(1) రాష్ట్ర చేనేత సహకార సంఘము తనకు గల యావత్తు నిధులు యితర విధముల అన్యాక్రాంతము గాకుండా చేనేతబట్ట వ్యాపారమునకే ఉపయోగపడునట్లు చూడాలి.

(2) సహకార రంగమున అవినీతి ఎక్కువగా ఉన్నదన్న చెడు పేరు పోవునట్లు సహకారోద్యమంలో అధికార పదవుల్లో ఉన్న పెద్దలు పరిపాలన క్రమంగా చూచు విధానం తెలియాలి.

(3) చేనేతవస్త్రము అమ్మకంపై ప్రభుత్వమువారు యిచ్చుచున్న రిబేటును చేనేత వస్త్రం కొనే ప్రజలకు అందునట్లు చూడాలి. ఈ రిబేటును దుర్వినియోగం చేయరాదు.

(4) రాష్ట్ర చేనేత సహకార సంఘం రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాథమిక సంఘాలను సమాన దృష్టితో జూచి వాటికి అవసరమైన సహాయ సంపత్తులను కలుగజేయాలి. దీనిలో పక్షపాత దృష్టి గమనికి రాదు.

(5) రాష్ట్ర చేనేత సహకార సంఘము యొక్క అవసరమునకు కావలసిన నూలు బేళ్లను సరాసరి మిల్లుల నుండి ఖరీదు చేయాలి. ఈ విషయంలో కమిషన్ ఏజంట్లను నియమించరాదు.

(6) రాష్ట్ర సంఘానికి అవసరమయిన రంగులు, రసాయనములు, ఆర్టుసిల్కు వగైరా కొనుగోలు అమ్మకములలో ఏవిధమైన లోపాలు జరుగకుండా జాగ్రత్త వహించాలి.

పైన వివరించిన విషయములే గాక ధైనందిన కార్యక్రమంలో జరుగు యితర లోపాలను పాలకవర్గం అతి జాగ్రత్తతో కనిపెట్టి వాటిని సరిదిద్దుకోవాలి. ఇలా చేనేత పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వము వారు యిస్తున్న కోట్లు కొంది రూపాయలు దుర్వినియోగము కాకుండా సక్రమమైన మార్గమున ఖర్చు చేయుటకు పూనుకొనడం చేనేత అభివృద్ధికి అవసరం.

లేఖలు

గ్రామోద్యోగులు: సుప్రీమ్‌కోర్టు తీర్పు

ఆర్యా, పెరవలిపాలెం కేసులో గ్రామోద్యోగుల వంశ పారంపర్యాహక్కులు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు అమలు జరిపే మిషతో రాజ్యాంగము అమలులోనికి వచ్చిన తరువాత అనగా 26 వ జనవరి 1950 తదుపరి మద్రాసు గ్రామోద్యోగుల చట్టములోని వంశపారంపర్య హక్కుల ననుసరించి నియమింపబడిన గ్రామోద్యోగుల ఉద్యోగము లన్నియు చెల్లనేరవని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఈ మధ్య ఒక ప్రకటన చేసింది. ఇది నిజముగా విడ్డూరము. ఇదివరకెన్నడు కనీ వినీ ఎరుగని విషయము.

కోర్టు తీర్పులను కోర్టుకు వెళ్ళిన వారికే పరిమితం చేయుట ప్రభుత్వ ఆచారము. తీర్పునకు పూర్వము జరిగిన నియామకములకు పూర్వ మెన్నడు భంగము వాటిల్లలేదు. భవిష్యత్తులో తీర్పు అమలు వేరు విషయము.

కుల ప్రాతిపదికపై జిల్లా మునసబుల నియామకము రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు (వెంకట రమణ మద్రాసు ప్రభుత్వము, ఎ. ఐ. ఆర్. 1951 ఎస్. సి. 229) తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు ఇచ్చేటప్పటికే దాదాపు 85 జిల్లా మునసబులు ఖాళీకుకుల ప్రాతిపదికపై అభ్యర్థులను ప్రభుత్వము ఎన్నిక చేసి నియమించింది. రిట్ దాఖలుచేసి విజయము పొందిన శ్రీ వెంకట రమణ దరఖాస్తు మాత్రము అర్హతను బట్టి విచారించి, వారిని ఒక ఖాళీలో నియమించింది. తీర్పు అనంతరం రాజ్యాంగ విరుద్ధమని నిర్ణయింపబడిన కుల ప్రాతిపదికపై ఎన్నిక చేసిన 85 జిల్లా మునసబులలో ఏ ఒక్కరి ఉద్యోగములు చెల్లవని ప్రభుత్వము ప్రకటించలేదు.

పైన చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం మరియొక న్యాయవాది (యల్. వి. ఎస్. హనుమంతరావు ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వములు) తన దరఖాస్తు కూడ యోగ్యతను బట్టి నిర్ణయింపవలసినదిగా రిట్ దాఖలు చేశాడు. శ్రీ వెంకట రమణ దాఖలు చేసిన రిట్ సుప్రీంకోర్టు అంగీకరిస్తే కుల ప్రాతిపదికపై నియమింపబడిన ఉద్యోగములన్నీ (ప్రభుత్వము రద్దు చేసి, తన దరఖాస్తు కూడ శ్రీ వెంకట రమణ దరఖాస్తుతోబాటు యోగ్యతలనుబట్టి నిర్ణయిస్తారనే దృఢ నమ్మకముతో తాను ప్రత్యేకముగా పరియొక రిట్ దాఖలు చేయలేదని ఆయన వివరించారు. కాని ఆంధ్ర మద్రాసు ప్రభుత్వములు ఆయన రిట్ దరఖాస్తుకు కాల దోషము పట్టినదని వాదన చేసినవి. భారత రాజ్యాంగములో ప్రాథమిక హక్కులకు కాల దోషమనేది ఎక్కడ పొందుపరచి ఉండలేదు.

ఈ విధంగానే ప్రభుత్వ వృత్తి కళాశాలలో కులములనుబట్టి విద్యార్థుల నిర్ణయము రాజ్యాంగ విరుద్ధమని సుప్రీమ్ కోర్టు (చంపకం దొరైరాజన్ మద్రాసు ప్రభుత్వము) తీర్పు నిచ్చినప్పటికి, తీర్పు అమలును కోర్టుకు వెళ్ళిన అభ్యర్థికి మాత్రమే ప్రభుత్వము పరిమితి చేసింది. అంతేగాని రాజ్యాంగ విరుద్ధముగా తీర్పునకు పూర్వము కులములనుబట్టి ఎన్నిక చేసిన విద్యార్థుల నెవ్వరినీ కళాశాలలనుండి వెళ్లగొట్టలేదు. వారి సీట్లు రద్దు చేయలేదు. అట్లు చేయుమనని ఎవ్వరి ఉద్దేశము కూడ కాదు.

ఈ పరిస్థితులలో సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన ఒక తీర్పును మాత్రమే ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టితో చూచి, గత 13 సంవత్సరములనుండి చేసిన గ్రామోద్యోగుల నియామకములన్నీ రద్దు చేయుటానికి బలవత్తరమైన రాజకీయ కారణ మేదో తప్పక ఉండి తీరవలయును.

పరిమి వెంకట రమణరావు (తెనాలి)

* * *

1372 సఫలీ పెనాల్టీలపై ఆప్పీళ్ళు

ఆర్యా !

నర్సాపురం రెవెన్యూ డివిజన్‌లోని, నర్సాపురం, తణుకు, భీమవరం తాలూకాలలో 1372 ఫసలీ, తాలూకు అనాగా 1962—63 సంవత్సరం రెండవ వంటిపై సబ్ కలెక్టరువారి జమా బందీలో 1 మొదలు 14 రెట్లు వరకూ ఆదనపు సొగుపై పెనాల్టీలు విధించుట జరిగినది. ఆంధ్ర ప్రభుత్వము వారు పై పనులీకి చేయబడు పెనాల్టీలను 20 రెట్లు కాకుండా వీలయినంత తక్కువగానూ, రైతు పరంగానూ చూడవలసిందిగా కలక్టర్లలకు, జమాబందీ ఆఫీసర్లకు సూచిస్తూ ఉత్తర్వులు ఇచ్చియున్నది. రైతులందరూ నెల ఎక్కౌంటు దాఖలాన కట్లను తాలూకా ఆఫీసుల్లో సంపాదించి అప్పీలు చేయుటకు విపరీతవ్యయ ప్రయాసలు కలుగుచున్నవనే విషయములో నేను రెవెన్యూ శాఖా మాత్యులకు విన్నవించగా అడంగుల దాఖలా సకట్లు లేకుండగానే కేవలం 3 రూ.ల స్టాంపులతో పెట్టుకునే అప్పీలు పిటీషన్లు వినిపించబడుటట్లు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. పీ. పెడ్యూలు భూములను కూడా ప్రభుత్వ మిచ్చిన కనీస పెనాల్టీ వైఖరి ననుసరించియే వినిపించుమని కలక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. గాన నర్సాపురం సబ్ డివిజన్‌లో నున్న పెనాల్టీలు చిరిగిపడిన రైతాంగము వెన్నెంటనే నర్సాపురం సబ్ కలెక్టర్‌గారిని జిల్లా కలక్టరు గారిని ఎవరు అప్పీలు అధికారం ఉన్నదో వారికల్లా తమ దరఖాస్తులను పంపి త్వరలో ప్రభుత్వ మిచ్చిన నడుపాయమును పొందిగోరుచున్నాను.

(నరపురం) వరకాల శేషావతారం.
(ఎం. ఎల్. ఎ)

* * *

ఉండవల్లి అనంతపద్మనాభ స్వామి ఆలయం

ఆర్యా !

పవిత్ర కృష్ణానదికి దక్షిణవైపున గుంటూరు తాలూకాలోని ఉండవల్లి కొండలో విష్ణు కొండిన్యుని నాటి బౌద్ధ గుహాలు మూడు అంతస్థులు ఉండి మధ్య అంతస్థులో శ్రీ అనంతపద్మనాభ స్వామివారు వేంచేసియుండి గొప్ప చరిత్ర ప్రసిద్ధి కలిగి ఉన్నది. ఈ గుహాలు 1937 వరకు శిథిలస్థితిగా ఉండి పురాతత్వశాఖ వారిచే యాత్రికులు సందర్శించుటకు వసతి కల్పింపబడినవి. రెండు మాసముల నుండి పెనుమ

నాథులా ప్రాంతంలో

చైనా భూభాగం ఆక్రమణ అబద్ధం

పెకింగ్ ఆరోపణ తిరస్కృతి: సైనికపర్యాటకులు సిక్కిం రక్షణకోసమేనని ఢిల్లీ జవాబు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:

నాథులా ప్రాంతంలో భారత సైనికదళాలు అంతర్జాతీయ సరిహద్దును అతిక్రమించి, చైనా భూభాగాన్ని అతిక్రమించాయంటూ చైనీయులు చేసిన ఆరోపణను భారత ప్రభుత్వం తిరస్కరించింది.

1963 సెప్టెంబరు 19వ తేదీన చైనా ప్రభుత్వానికి తానుపంపిన పత్రంలో 1963 జులై 31వ తేదీన చైనీయులు అందజేసిన పత్రంలోని ఆరోపణ "సత్యదూరమైనదీ, నిరాధారమైనదీ" అని భారత ప్రభుత్వం అభివర్ణించింది. "అందువల్ల నిరాధారము, దుర్బుద్ధి ఒనితము అయిన చైనీయుల ఆరోపణలనుగూర్చి సమిష్టిగా విచారణ జరిపించాలంటూ చైనీయులు చేసిన సూచనను తిరస్కరించక తప్పదు," అనికూడా తెలియజేసింది.

నాథులాచుట్టూ ఉన్న భారత సైనిక స్థావరాలమూలంగా సిక్కిం-టిబెట్లమధ్య పరిహద్దుమీదుగా మామూలుగా జరిగే వాణిజ్యానికి అంతరాయం కలుగుతోందంటూ చైనీయులు చేసిన ఆరోపణను ప్రస్తావించి భారత ప్రభుత్వం ఇలా పేర్కొన్నది: "భారత-చైనా సరిహద్దులోని ఈ ప్రాంతంలో మామూలుగా జరిగేవాణిజ్యానికి అంతరాయం కలుగదానికి 1962 అక్టోబరు నవంబరు మాసాలలో నిష్కారణంగా భారతదేశంమీద పెద్దపెట్టున దాడిచేసి చైనా ప్రభుత్వమే బాధ్యతవహించవలసి ఉంటుంది. సిక్కింరక్షణ విషయంలో తనకుగల బాధ్యతలను నిర్వహించటంలో భారత ప్రభుత్వం సరిహద్దులో ఈ ప్రాంతాన్ని చైనీయులు దురాక్రమణనుంచి కాపాడేందుకు తగువర్యలు తీసుకోవలసి వచ్చింది."

నాథులారంగంలో సరిహద్దుకు ఈవల భారత భూభాగంలోపే భారత సైనికులున్నారనీ, సైనిక పర్యాట్లు చేయడమే నడనిరుబువు చేసేందుకు భారత ప్రభుత్వము చైనా ప్రభుత్వానికి పంపినపత్రములోపాటు ఫోటోను కూడాపంపినది. చైనాతనపత్రాలలో పేర్కొన్న పరిహద్దురాళ్ళు సరిహద్దుకీవం భారత ప్రాంతంలో 74 అడుగుదూరంలో వున్నాయనీ ఇవి గాంగ్టాక్-నాథులాలోద్దు వెంట వున్నాయనీ భారత్ తన పత్రాలలో పేర్కొన్నది.

నాథూరా రంగములో భారతీయ సైనిక విమానాలు ఈ సరిహద్దు రాళ్ళకు దూరంగానే, భారత ప్రాంతములోనే వున్నాయని కూడా భారతప్రభుత్వం స్పష్టంచేసింది.

1960 లో న్యూఢిల్లీ పత్రికావిలేఖరుల సమావేశంలో సిక్కిం భూభాగానులో భారతీయ సంబంధాలను చైనా గౌరవించగలదంటూ ప్రధాని చౌ-ఎన్-లై ఇచ్చిన హామీని చైనా ప్రభుత్వానికి గుర్తుచేసి సమాధానములో ఇంకా ఇలా తెలియజేశారు: "ఏదో ఒక మిషతో సిక్కిం విదేశ వ్యవహారాలకు సంబంధించి భారత ప్రభుత్వమునారి బాధ్యతలను చైనాప్రభుత్వము సవాలుచేస్తూనే వున్నది. జులై 31వ తేదీ సమాధానములో భారత సిక్కింసంధి సంబంధాలను ఎదిరించేదు రాలో పనద్యోతకమైంది. నుబీలోయలో సైన్యాలనుంచుతూ; సైనిక స్థావరాలను, బారకీచులను స్థాపించి సాగిస్తున్న దురాక్రమణ సన్నాహాలను దృఢపరచడంగూడా ఈ ఎత్తుల లక్ష్యమైపుంటుంది."

హేగ్ కోర్టుకు సరిహద్దు వివాదం

చైనా విముఖత

పెకింగ్, అక్టోబర్ 13:

కొలంబో ప్రతిపాదనలు సిఫారసులేకాక మొత్తంగా ఆమోదించగల తీర్పులు కాబట్టి చైనా భారతప్రభుత్వానికి ప్రసిద్ధ సమాధానంలో వాదించింది.

అంతర్జాతీయ పరిష్కర్తలకు సమస్యను నివేదించాలనే భారత్ ప్రతిపాదనను ప్రస్తావిస్తూ హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం నమితినంస్న, అని వాదించింది. ముఖ్య చర్చలు తప్పించుకోడానికిది ఎత్తుగడ అని అన్నది. అమెరికానుంచి భారీ ఎత్తున భారత్ ఆయుధ సహాయం పొందడం దాని ప్రచ్ఛన్నయుద్ధ కొనసాగింపు కాంక్షను విదర్శనమన్నది.

వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తాము అభిలషిస్తున్నట్లు విశదపరిచింది.

బస్సు పేల్చి ప్రయాణీకుల దోపిడి

ద. వియత్నాంలో కమ్యూనిస్టుల ఘాతుకం

సైగాన్, అక్టోబరు 12: ఇక్కడకు సుమారు 40 మైళ్ళ దూరంలోగల వేస్ హో రాష్ట్రంలో కమ్యూనిస్టు గెరిల్లాలు మాటుపెట్టిన బాంబు నిన్న ఒక బస్సును పేల్చివేసినందువల్ల 14 మంది ప్రయాణీకులు మరణించారు. మరో 15 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ప్రేమదు మార్గంలో లోయ మీదుగా వెళ్ళుతున్న ప్రయాణీకులపై గెరిల్లాలు కాల్పులు జరిపి, వారిని ఉద్దేశించి ప్రసంగించారని సమాచారం. వారిలో ఒకరు తమ సంఘటనను తెల్పుతూ వివరించింది.

అమెరికా సైనిక ప్రతినిధి కథనం

బెర్లిన్, అక్టోబర్ 12: ఒక అమెరికన్ సైనికుడ్ని పశ్చిమజర్మనీనుంచి బెర్లిన్‌కు వెళ్ళనున్న అమెరికన్ సైనికదళాన్ని సోవియట్ సైనికులు రెండురోజులపాటు అటకాయించి వుంచడంపై అమెరికా అధ్యక్షుడు కెనడీ వ్యాఖ్యానిస్తూ ఎవరో జూనియర్ ఆఫీసర్ సోవియెట్ ప్రభుత్వానికి తెలియకుండా, దాని అనుమతిలేకుండా ఆ పని చేసివుంటారని ఆ దృష్టిలోనే సమస్యను పరిష్కరించ వీలవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

మేరీలాండ్ గ్రామీణప్రాంతంలో వారాంతం సందర్భంగా గడిపేందుకు నిన్నఉదయమే అధ్యక్షుడు వాషింగ్టన్‌నుంచి బయలుదేరి వెళ్ళారు.

బాబెల్స్‌బర్గ్ కేంద్రంవద్ద అమెరికా సైనికులాన్ని సోవియట్ సైనికులు అడ్డగించడం మాస్కోలోనే అధికారులకు సంభ్రమాశ్చర్యాలు కలిగించినట్లు అధ్యక్ష కార్యాలయము, విదేశాంగశాఖ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ పటాలాన్ని నిర్బంధించడం వెళ్ళివ్వడంతో, పశ్చిమబెర్లిన్‌కు రాకపోకలు సులభంగా చేయడంలో శత్రు అసమజ్ఞ అంతటితో ముగిసిపోలేదనికూడా అనుకుంటున్నారు.

ప్రపంచంలోకెల్లా పొడవైన కంచె

ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లెండ్‌లో నిర్మాణం

ప్రపంచంలోకెల్లా పొడవైనకంచె నిర్మాణం దాదాపు ముగిసింది.

ఈ కంచె ఆస్ట్రేలియారాజ్యమైన క్వీన్స్‌లెండ్‌లో నిర్మింపబడుతున్నది. దీని పొడవు 3,500 మైళ్ళు. కంచె 13,50,00,000 ఎకరాల ప్రాంతం చుట్టూ ఉన్నది. కంచె ఎత్తు 6 అడుగులు.

ఈ నిర్మాణాన్ని 1955 లో ప్రారంభించారు. రాలియుగంనాటి కుక్కలవాటివలకుండా గొర్రెలను రక్షించటానికి కంచెను నిర్మిస్తున్నారు. ఈ కుక్కలను మామూలుగా 'డింగోలు' అని పిలుస్తారు. వేలాదిసంవత్సరాల క్రితం అది ఆదిమవాసులతో ఆస్ట్రేలియాకు వచ్చాయి. ఆస్ట్రేలియా ఆదిమవాసులమాదిరిగానే వాటి నిజమైన పుట్టుపూర్వోత్తరాలు ఎవరికీ తెలియవు. కాని ప్రపంచంలోని చతుష్పాదజంతువు లన్నిటిలోకి ఇవి చాలా తెలివైనవి.

ఇవి గొర్రెల కావరులకు చాలా బెడదగా ఉన్నాయి. వీటిని పెంచుకోవటం సాధ్యంకాదు. పట్టుకోవటంకూడా సాధ్యం కాదు. తుపాకీ గుళ్ళతోకాని, విషవస్తువులతోకాని వాటిని లొంగదీయలేరు. చలా తెలివిగా, నేర్పుగా తప్పించుకొనిపోతాయి.

కంచె నిర్మాణానికి చాలా ఖర్చవుతుంది. కాని గొర్రెలను రక్షించటానికిది అవసరం. కంచె లోపలిప్రాంతంలోని గొర్రెల కావరులు ఈనిర్మాణానికయ్యే ఖర్చును పెట్టుకుంటున్నారు. పూర్తి వ్యయాన్ని చెల్లించటానికి 20 ఏళ్ళు పడుతుందని భావిస్తున్నారు. (నాఫెన్)

కాంగోలో సమితి సైన్యాల ఖర్చులు

తాత్కాలిక ఏర్పాటుకు భారత్ మద్దతు

సమితి కార్యాలయం, అక్టోబరు 12: 6 వెంపాటు కాంగోలో సమితి సైన్యాలను నిలిపి ఉంచటానికి కవసరమైన డబ్బు విషయమై సమితి తలపెట్టిన తాత్కాలిక పు ఏర్పాటును భారతదేశం నేటి మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం తాలుకు బడ్జెట్ వ్యవహారాల పంథం సమావేశమైనప్పుడు సమర్థించింది. కాని భవిష్యత్తులోని సమితి శాంతిరక్షణ కార్యకలాపాలకు ఈ ఏర్పాటు నాంది కాకూడదని స్పష్టంచేసింది.

సంఘం కాంగోలో సమితి సైన్యాలను నిలిపివుంచటానికి 160 లక్షల డాలర్లను కేటాయించాలని సమితి కార్యదర్శి చేసిన అభ్యర్థనను, ఈ ఖర్చులో ఏయే దేశాలు ఎంతెంత వాటాలు భరించాలో నిర్ణయిస్తూ నైజీరియా, తదితర రాజ్యాలవారు ప్రతిపాదించిన ఆఫ్రికన్ ముసాయిదాను పరిశీలించింది. గత జూన్‌లో జరిగిన ప్రత్యేకసమావేశం నిర్ణయించిన ప్రకారం ఈ చాటాలను భరించాలని ముసాయిదా తెల్పుతున్నది. ఈ సూత్రం ప్రకారం భారత్ చెల్లించే 6 శాతం 170 వేల డాలర్ల ఖర్చును భరించాల్సివున్నది.

ద్రవిడకజగంతో తమిళ జాతీయపక్షం విలీనం

తిరుచిరాపల్లి, అక్టోబరు 13: తమిళ జాతీయపక్షం త్వరలోనే ద్రవిడ కజగంతో విలీనమై వచ్చని ద్రవిడకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ నూహించారు.

నిన్నరాత్రి వరగచేరిలో బహిరంగసభలో మాట్లాడుతూ విధానాలలో రెండు పార్టీలకు ఏకాభిప్రాయం చాలావుందని అన్నారు.

శ్రీ ఇ. వి. కె సంపత్తు నాయకుడుగా వుంటున్న తమిళ జాతీయపక్షము, శ్రీ అన్నాదురై నాయకుడుగావున్న డి. యం. కె నుంచి విడిన పార్టీయే.

భారతీయ గస్తీ కేంద్రం మీద పాకిస్తానీల దాడి

నిరాయుధులైన పోలీసులపై దౌర్జన్యం: తూర్పు పాక్ ప్రభుత్వానికి అస్సాం ప్రభుత్వ తీవ్రనిరసన

షిలాంగ్, అక్టోబరు 12: తూర్పు పాకిస్తాన్‌లోని సిల్హెట్‌జిల్లా సరిహద్దున ఖాసీ, జైంతియా కొండలలో ఉన్న చిట్టచివరి భారతీయ గస్తీ కేంద్రం టమాబిల్‌పై సుమారు వందమంది పాకిస్తానీలు, తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళం మద్దతుతో నేడు దాడిజరిపి, నిరాయుధులైన కొందరు భారతీయ పోలీసులను గాయపరచారని ఇక్కడ అధికారరీత్యా తెలిసింది.

దుండగులు ఆ గస్తీ కేంద్రంలో ఉన్న కుర్చీలు, బల్లలు విరుగగొట్టి, పత్రాలు అపహరించుకుని పోయారు.

అస్సాంలోని దర్రాంగ్ జిల్లాలో అక్రమంగా పంపివేయబడిన పెక్కుమంది పాకిస్తానీ ముస్లింలు కూడా ఈ దుండగులకు సహాయపడ్డారని ఈ సాయంత్రం ఇక్కడ అధికారులకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

సరియైన ప్రయాణపత్రాలు లేకుండా దర్రాంగ్‌లో కనిపించిన 103 మంది పాకిస్తానీ ముస్లింలను ఇటీవల టమాబిల్‌కు తీసుకురావటం, అక్కడనుంచే వారిని, తిరిగి తూర్పు పాకిస్తాన్ పంపటం జరిగింది. వారిపేర్లు, చిరునామాలు అక్కడి భారతీయ గస్తీకేంద్రంలో నమోదు చేసుకొనటమైంది. టమాబిల్‌నుంచి బయలుదేరిన తరువాత సిల్హెట్‌జిల్లాలో ప్రవేశించి, స్థానిక పాకిస్తానీలను రెచ్చగొట్టినట్లు, భారత సరిహద్దు సమీపానగల తూర్పు పాకిస్తానీ రైఫిల్స్‌దళం కేంద్రంలో ప్రవేశించినట్లు తెలిసింది.

దుండగులు నేటి మధ్యాహ్నం సరిహద్దుకు అడ్డంగా సమావేశమై, దౌర్జన్యపూరితమైన వైఖరిని ప్రదర్శించారని, "పాకిస్తాన్ జిందాబాద్", "అల్లాహూ అక్బర్" వంటి నినాదాలు చేస్తూ అకస్మాత్తుగా భారతీయ గస్తీ కేంద్రంమీద విరుచుకుపడి, నిరాయుధులైన భారతీయ పోలీసు సిబ్బందిపై దౌర్జన్యం చేశారని తెలియవచ్చింది. కేంద్రంలో ఉన్న పత్రాలను, కొయ్యసామగ్రులను దోచుకున్న అనంతరం మళ్లీ ఆ నినాదాలేసుకుంటూ తమ భూభాగానికి తిరిగి వెళ్లిపోయారు.

ఈ సందర్భంలో ఖాసీ, జైంతియా పర్వతప్రాంతం డిప్యూటీ కమిషనర్ సిల్హెట్ జిల్లాలో తమవంటి హోదాకల పాకిస్తానీ అధికారికి తీవ్రమైన నిరసన తెల్పారు. దుండగులను శిక్షించి, పత్రాలను, కొయ్యసామగ్రులను త్రిప్పి పంపవలసిందనీ, నష్టపరిహారం చెల్లించవలసిందనీ కోరారు.

అస్సాం ప్రభుత్వంకూడా తూర్పు పాకిస్తానీ ప్రభుత్వానికి తీవ్రనిరసన తెల్పుతున్నది.

ఈ సంఘటనమగూర్చి కేంద్ర ప్రభుత్వానికికూడా తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో దాళ్వా

బందరు, అక్టోబర్ 13: కృష్ణాజిల్లాలో అన్ని ప్రాంతాలకు గతవిడాది యిచ్చినట్లుగనే దాళ్వాపంటకు నీరు సప్లయ్ చేయడము జరుగుతుందని, అయితే ఒక్క పోలాజు కాలువక్రింద ఆయకట్టును మాత్రం ప్రస్తుతము మినహాయించినట్లు తెలుస్తున్నది.

ఆడ తపాలా బంట్రోతులు

అలెప్పీ, అక్టోబరు 12: అలెప్పీ పట్నంలో తపాలా బట్వాడాకు స్త్రీలు నియమింపబడ్డారు.

తపాలా బంట్రోతు ఉద్యోగానికి అధికారులు ప్రపథమంగా యిద్దరు స్త్రీలను నియమించారు.

రైతాంగ శ్రేయస్సుకు సమిష్టి ఆందోళన

మధూలిమాయే వెల్లడి

పూనా, అక్టోబర్ 12: రైతులకు తమ పంటలపై సరసమైన ధరలు లభించ జేయటానికి, లాభసాటిగాలేని భూములపై భూమిశిస్తును రద్దు చేయించటానికి సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు త్వరలో సమిష్టిగా విస్తృతమైన ఒక ఆందోళనను లేవదీయనున్నట్టు సోషలిస్టు నాయకుడు శ్రీ మధూలిమాయే నేడిచట పత్రికాప్రతినిధులకు వెల్లడిచేశారు.

ప్రారంభంలో పూనా, భండ్ర, జాల్‌గాన్ జిల్లాల్లో ఆందోళనను ప్రారంభిస్తామని వారు తెల్పారు.

ఈరెండు పార్టీలు విలీనమయ్యే సమస్య లేదని కాని రైతాంగానికి సంబంధించిన వ్యవహారాలలో రెండూ కలిసికట్టుగా పనిచేస్తాయని వారు చెప్పారు. ప్రస్తుతం ఉభయుల మధ్య చర్చలు జరుగుతున్నాయని వారువెల్లడిచేశారు.

కార్మిక సంఘాల వ్యవహారాల్లో హిందూ మజ్దూర్‌సభ, హిందూ మజ్దూర్ పంచాయతీ, ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీలు తాలూకా తత్సంబంధ కార్మికసంఘాల విభాగాలు కలిసి పని చేస్తాయని వారు చెప్పారు.

డెహ్రాడూన్‌లో శ్రీ నెహ్రూ విశ్రాంతి

డెహ్రాడూన్, అక్టోబరు 12: నాలుగు రోజులపాటు విశ్రాంతి తీసుకొటానికి యిక్కడికి వచ్చిన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యీ ఉదయం సేదదేరి ఉల్లాసంగా కనిపించారు.

శ్రీ నెహ్రూ, ఆయన మేనకోడలు శ్రీమతి చంద్రలేఖ, యిక్కడి సర్‌క్యూట్ భవనంలోని సువిశాలమైన ఉద్యానవనాల్లో నిన్న సాయంత్రము; యీ ఉదయము వాహ్యాళి వెళ్లివచ్చారు. ప్రధాని నిన్న కొంతసేపు అధికార పత్రాలను చూశారు.

డెహ్రాడూన్‌లో వుంటున్న శ్రీ నెహ్రూ దగ్గరబంధువులు ఆయనతో కొంతసేపు మాట్లాడి వెళ్లారు.

అరైకుడి అమ్మన్ కోవిలలో చోరీ

మధుర, అక్టోబర్ 13: అరైకుడిఅమ్మన్ కోవిల్‌లో అమ్మన్ వంటిమీద 25 వేల రూపాయల విలువగల నగలను శుక్రవారము రాత్రి ఎవరో దొంగిలించినట్లు రామనాథపురంజిల్లా పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వర్తమానం ద్వారా తెలుస్తున్నది.

మర్నాడు ఉదయం అర్చకుడుచేసేసరికి గర్భాలయం తలుపులు తెరచివుండి నగలు కనబడలేదు.

రెండు పోలీసు కుక్కల సహాయంతో మధుర పోలీసులు ఈచోరీగూర్చి దర్యాప్తు సాగిస్తున్నారు.

ధరలను అదుపు చేయకపోతే జీతాలు పెంచాలి

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆనెం సంజీవరెడ్డి సూచన

నెల్లూరు, అక్టోబరు 13: ధరలను అదుపులో వుంచలేకపోతే జీతాలను హెచ్చించాలని నెల్లూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి జిల్లా నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం వార్షికోత్సవమును ప్రారంభిస్తూ చెప్పారు.

"అయిదు సంవత్సరాలలో నిరుద్యోగసమస్య తేలకపోతే పరిస్థితులు ఇల్లాగేవుంటే 'ప్రజాస్వామ్యం' ఎల్లాగుంటుందో చెప్పలేము" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ ఏ. శ్రీరాములు అధ్యక్షతవహించారు.

ప్రారంభోపన్యాసంలో శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు: "ప్రభుత్వ ఉద్యోగుల జీతాల స్కేళ్ళలో ఒడుదుడుకులు చాలావున్నాయి. హైదరాబాదులో జీవితప్రమాణం జాస్తిగా వున్నా, జిల్లాల్లో తక్కువగావున్నా ధరలు మాత్రము అన్నిచోట్ల ఒకేతీరుగావున్నాయి. ధరలను అదుపులో వుంచలేకపోతే స్కేళ్ళను మార్చి జీతాలను హెచ్చించాలి.

ఉద్యోగులు, ప్రజలు సహకరిస్తేగాని ప్రణాళికలు జయప్రదంగా అమలుజరగవు. అయితే ఆలస్యము జరుగుతోంది. లోపము ఎక్కడవుందో తెలియదు. పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంటువారి క్రిందవున్న మైనర్ ఇరిగేషన్‌ను పంచాయితీ సమితులకు యివ్వాలని ఉత్తర్వులు అయినప్పటికీ ఇంకా అమలు జరగలేదు.

కంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలి. నేను ఈ విషయం చెప్పేసరికి ఆత్మహారులో మా నోరు కొడతారా అని మామీద దాడి చేశారు.

వ్యవసాయానికి కావలసిన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలి. కార్యాలయ తంతు ఎక్కువ అయింది. అయిదేళ్లలో నిరుద్యోగ సమస్య తేలకపోతే పరిస్థితులు ఇల్లాగే వుంటే 'ప్రజాస్వామ్యం' ఎల్లా వుంటుందో చెప్పలేము."

"శ్రమదానం" అంతా బూటకమని ప్రజలు ఎవరు శ్రమదానం చేయడంలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. (స్వ. వి.)

నెహ్రూ సంగం 'ప్రావా' ప్రచురణ

మాస్కో, అక్టోబరు 12: భారత విదేశాంగవిధాన ప్రతిపాదిక మారలేదని, చైనాతో సంబంధాలు మాత్రమే మారాయని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఢిల్లీలో విలేఖరుల గోష్ఠిలో చెప్పినవిషయాన్ని 'ప్రావ్దా' ప్రముఖంగా ప్రచురించింది. పరాయిప్రభుత్వం తప్పు పనిచేసే ట్రాన్స్‌మిటరు భారతదేశపు గడ్డపై స్థావరం ఏర్పరచుకోజాలదని నెహ్రూ చేసిన స్పష్టీకరణకు ప్రాముఖ్యమివ్వింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగం పాత్రగురించి నెహ్రూ వెల్లడించిన భావాలను బలపరచింది. ఫార్మోజాను గుర్తించే సమస్యే లేదని చెప్పినవిషయాన్ని కూడా ఉపహరించింది.

రష్యన్ అధికారిచే అమెరికా సైనికుల అటకాయింపు

బెర్లిన్ మార్గంలో సంఘటనపై కెనెడీ వ్యాఖ్య; మాస్కోకే ఆశ్చర్యం కలిగినట్లు వెల్లడి

వాషింగ్టన్, అక్టోబర్ 13: పశ్చిమజర్మనీనుంచి బెర్లిన్‌కు వెళ్ళనున్న అమెరికన్ సైనికదళాన్ని సోవియట్ సైనికులు రెండురోజులపాటు అటకాయించి వుంచడంపై అమెరికా అధ్యక్షుడు కెనెడీ వ్యాఖ్యానిస్తూ ఎవరో జూనియర్ ఆఫీసర్ సోవియెట్ ప్రభుత్వానికి తెలియకుండా, దాని అనుమతిలేకుండా ఆ పని చేసివుంటారని ఆ దృష్టిలోనే సమస్యను పరిష్కరించ వీలవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

మేరీలాండ్ గ్రామీణప్రాంతంలో వారాంతం సందర్భంగా గడిపేందుకు నిన్నఉదయమే అధ్యక్షుడు వాషింగ్టన్‌నుంచి బయలుదేరి వెళ్ళారు.

బాబెల్స్‌బర్గ్ కేంద్రంవద్ద అమెరికా సైనికులాన్ని సోవియట్ సైనికులు అడ్డగించడం మాస్కోలోనే అధికారులకు సంభ్రమాశ్చర్యాలు కలిగించినట్లు అధ్యక్ష కార్యాలయము, విదేశాంగశాఖ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ పటాలాన్ని నిర్బంధించడం వెళ్ళివ్వడంతో, పశ్చిమబెర్లిన్‌కు రాకపోకలు సులభంగా చేయడంలో శత్రు అసమజ్ఞ అంతటితో ముగిసిపోలేదనికూడా అనుకుంటున్నారు.

బెర్లిన్ మార్గంలో సంఘటనపై అమెరికా సైనికులు తమ శిబిరాలలోనే నిద్రించారు. బాబెల్స్‌బర్గ్ తనిఖీకేంద్రంవద్ద వారు వుండిపోయారు.

అంతకు వెనుకరోజు పశ్చిమ కొసలో గల మార్టిన్-బార్న్‌వద్ద అమెరికన్ సైనికులను అడ్డగించారు.

బాబెల్స్‌బర్గ్ కేంద్రంవద్ద సోవియట్ సాయుధశకటాలు, ట్యాంకు విధ్వంసక శతఘ్నులు అమెరికనులు ముందుకు వెళ్ళకుండా అడ్డగించాయి. నేడు సంప్రదాయంప్రకారం, అమెరికన్ సైనికులను రష్యనులు పంపివేశారు.

చేయడం నిమిత్తం వారు శకటాలనుంచి దిగాలని రష్యనులు కోరినారట. అందుకు అమెరికనులు నిరాకరించారు.

గతరాత్రి, అనగా వరసగా రెండవరోజు అమెరికన్ సైనికులు తమ శకటాలలోనే నిద్రించారు బాబెల్స్‌బర్గ్ తనిఖీకేంద్రంవద్ద వారు వుండిపోయారు.

అంతకు వెనుకరోజు పశ్చిమ కొసలో గల మార్టిన్-బార్న్‌వద్ద అమెరికన్ సైనికులను అడ్డగించారు.

బాబెల్స్‌బర్గ్ కేంద్రంవద్ద సోవియట్ సాయుధశకటాలు, ట్యాంకు విధ్వంసక శతఘ్నులు అమెరికనులు ముందుకు వెళ్ళకుండా అడ్డగించాయి. నేడు సంప్రదాయంప్రకారం, అమెరికన్ సైనికులను రష్యనులు పంపివేశారు.

నెహ్రూ సంగం 'ప్రావా' ప్రచురణ

మాస్కో, అక్టోబరు 12: భారత విదేశాంగవిధాన ప్రతిపాదిక మారలేదని, చైనాతో సంబంధాలు మాత్రమే మారాయని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఢిల్లీలో విలేఖరుల గోష్ఠిలో చెప్పినవిషయాన్ని 'ప్రావ్దా' ప్రముఖంగా ప్రచురించింది. పరాయిప్రభుత్వం తప్పు పనిచేసే ట్రాన్స్‌మిటరు భారతదేశపు గడ్డపై స్థావరం ఏర్పరచుకోజాలదని నెహ్రూ చేసిన స్పష్టీకరణకు ప్రాముఖ్యమివ్వింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగం పాత్రగురించి నెహ్రూ వెల్లడించిన భావాలను బలపరచింది. ఫార్మోజాను గుర్తించే సమస్యే లేదని చెప్పినవిషయాన్ని కూడా ఉపహరించింది.

బాపట్లతాలూకా గ్రామ నౌకర్లకు జీతాలు ఆపివేత

6 నెలలుగా ఇవ్వలేదని ఫిర్యాదులు: గ్రామోద్యోగ సంఘాధ్యక్షుని ప్రకటన

యడమంచిలి, అక్టోబరు 13: తాలూకా అధికార్లు గ్రామ నౌకర్లకు 4-6 నెలలుగా జీతాలివ్వటం ఆపివేశారని ఆయా తాలూకాల నుండి మేము సంఘానికి ఫిర్యాదులు వస్తున్నాయని ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కోరమిల్లి వీరభద్రరావు ప్రకటనన్నారు.

శ్రీ వీరభద్రరావు తమ ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు. ప్రభుత్వము గ్రామోద్యోగులను యిలా సంక్షోభంలో వుంచడం సరియేనా? గ్రామోద్యోగులంతా ఒకటికాటి ప్రభుత్వోద్యోగులుగా కాని, లేకపోయినా ప్రభుత్వోద్యోగులుగా కాని పరిగణించబడటము లేదు. వీరికి సెలవు నిబంధనలులేవు. జబ్బుతో వున్నకాలంలో జీతంపొందే అర్హత వారికింద కల్పించబడలేదు. గ్రామాధికారులు చాలా నిధులూ స్వానిరాధికారుల అన్యాయాలకు గురవుతున్నారు. గ్రామాధికారులు ఇంకా ఎమి మాటాడకుండా వూరకవుంటారని నేను అనుకోవడంలేదు, మరికొద్ది సంవత్సరాలు ఆగమనిందిగా ప్రభుత్వము గ్రామాధికార్లను అడుగుబాలుడు. ఇప్పటికే చాలా అలస్యము జరిగినది. గ్రామాధికార్లు 4 సిందర్లు పైగా అగారు. అలాంటిలో చేసే న్యాయము కూడా అన్యాయమే అవుతుంది.

తిరుగుబాటుదారులపై బెన్‌బెల్లా తుది విజయం

ప్రత్యర్థి కేంద్రం ఆక్రమణ: పెక్కుమంది విదేశీ విలేఖరుల బహిష్కృతి

అల్జియర్స్, అక్టోబరు 13. కాబిలీ తిరుగుబాటు దారులపై "తుదివిజయం" సాధించినట్లు అధ్యక్షుడు బెన్‌బెల్లా రాత్రి యిక్కడ ఒక ప్రకటన చేశారు. సరిహద్దు ప్రశ్నకు సంబంధించి మొరాకోతో చర్చలు జరపటానికి గూడా తాను సిద్ధంగా ఉన్నానన్నారు.

కాబిలీ తిరుగుబాటు నాయకులైన హోసిన్ ఐత్ అహ్మద్ కర్నల్ మహంద్ ఓ ఎల్ హౌతూలను అరెస్టు చేస్తామని బెన్‌బెల్లా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

అనేకమంది విదేశపత్రికా విలేఖరులపై దమ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని అధ్యక్షుడు ప్రస్తావించారు వెల్లడించారు.

ఈవారం అల్జీరియానుంచి అయిదుగురు విలేఖరులను బహిష్కరించినందుకు ఆయన ఎట్టి కారణాలు చెప్పలేదు.

ఎం. బెన్‌బెల్లా, యీ ప్రకటనచేసే ముందు స్వతంత్ర భావాలుగల 'దేమాండ్' అనే పారిస్ పత్రిక అల్జీరియర్స్ విలేఖరి ఎమ్. ఆంద్రీ పాటర్‌ద్వారు దేశం విడిచి పోవలసినదిగా ఉత్తరువులు అందాయి.

మొరాకో సరిహద్దు ప్రశ్నకు సంబంధించిన ప్రతిపాదనను ప్రస్తావించి, తానే పరిస్థితిని ప్రశాంత ఉదాత్త భావాలతో వ్యవహరిస్తున్నానని అల్జీరియా అధ్యక్షుడు తెలిపారు మొరాకో గూడా తదే పనిచేస్తుందని ఆశిస్తున్నానన్నారు.

మూడు మఘ్‌రెబ్ దేశాలు-మొరాక్కో, అల్జీరియా, ట్యునీషియా విదేశాంగమంత్రుల సమావేశాన్ని తాను ప్రతిఘటించటం లేదన్నారు.

కబిలియా పర్వతాలలో మూడువేల అడుగుల ఎత్తునవున్న తిరుగుబాటుదారుల ప్రధాన కేంద్రం మిచిలెట్-గ్రద్దగూడును ఒక్కటూటాగూడా కాల్చకుండా అధ్యక్షుడు బెన్‌బెల్లా సైన్యాలు నేడు ఆక్రమించుకున్నాయి.

కమ్యూనిస్టుపార్టీలో తీవ్ర విభేదాలు

సిద్ధాంత విభేదాలపై జాతీయసమితి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి రేపు ఇక్కడ సమావేశమవుతున్నది. ఈ సమావేశము 4 నాళ్ళు జరుగుతుంది.

నిన్న, నేడు పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశము జరిగినది.

కమ్యూనిస్టు పార్టీలో తీవ్ర విభేదాలు వచ్చిన కారణంగా పార్టీలో ఇప్పుడిత్తమయిన వర్గాలు ఏర్పడుతున్నాయని తెలుస్తోంది,

ముఖ్యంగా సంస్థకు, సిద్ధాంతాలకు సంబంధించిన సమస్యలనుగూర్చి కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి చర్చిస్తుంది. దేశ రాజకీయ పరిస్థితి, అంతర్జాతీయస్థితి, చైనా-రష్యాల మధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాలనుగూర్చి కూడా చర్చిస్తుందని తెలుస్తున్నది.

భారత కమ్యూనిస్టుపార్టీలో ఇప్పుడు చైనావర్గమనీ, రష్యావర్గమనీ శ్రీ ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ నాయకత్వమున మూడవవర్గం ఏర్పడినట్లు తెలుస్తోంది.

నవంబర్‌లో జరిగిన పార్టీ జాతీయసమితి సమావేశము చైనాను "దురాక్రమణదారుగా" పేర్కొన్నప్పటినుండి పార్టీలో ప్రధానవర్గాల మధ్య విభేదాలు బహిరంగమయ్యాయి. తత్ఫలితంగానే బెంగాల్‌లో వామపక్షానికి చెందిన కమ్యూనిస్టులు ప్రత్యేక పార్టీని ఏర్పాటుచేశారు. ఈ పార్టీ కేంద్రపార్టీ అదేశాలను లక్ష్యచేయడంలేదు. చా

దేశంలో కొత్తగా నాలుగు దుక్కు ఇనుము ఫ్యాక్టరీలు

అందులో రెండు మద్రాసులో స్థాపన

న్యూఢిల్లీ, అక్టోబరు 12: దేశంలో దుక్కు ఇనుమును విస్తృతంగా లోటును కొంత వరకు భర్తీచేయటానికి భారత ప్రభుత్వం, యిటీవల నాలుగు లైసెన్సులను మంజూరు చేసింది. వీటివల్ల ఏటా 210 వేల టన్నుల దుక్కఇనుము లభ్యంకాగలదని అంచనా వేయబడ్డది.

ఈ నాలుగు లైసెన్సులలో ఒకటి మైసూర్‌లోని భద్రావతి ఉక్కు ఫ్యాక్టరీకి మంజూరైంది. ఇది ఏడాదికి 120 వేల టన్నుల దుక్కఇనుమును ఉత్పత్తి చేస్తుంది.

మిగతా మూడు ఫ్యాక్టరీలలో రెండు మద్రాసులో నెలకొల్పబడతాయి.

నాల్గవది ఎక్కడ స్థాపించబడేదీ యింకా నిర్ణయం కాలేదు.

అమెరికా ఆదరణ

రాజమండ్రి, అక్టోబరు 9: నైజాదాడి విషయంలో అమెరికావారు మన దేశంపట్ల చాలా ఆదరణ చూపారనీ, ప్రధాని నెహ్రూ అంటే వారికి చాలా గౌరవమున్నదనీ అమెరికాలో పారిశ్రామిక ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ పుచ్చుకొని తిరిగివచ్చిన ఇంజనీరు శ్రీ మండ్రు మాధవరావు గత ఆదివారం పత్రికా విలేకరులతో చెప్పారు.

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షీరపాయనంతో (ఖీర్) 1-11-63 పౌర్ణమి రోజు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి

Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిదా డిప్లొమా పొందండి. ప్రస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

పన్నుమిల్లు యంత్రాల తయారీ

ఈఏడు రెట్టింపు అయ్యే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 12: పన్నుమిల్లు యంత్రాలను తయారుచేసే సంస్థలు ఈ ఏడు తమ ఉత్పత్తిని రెట్టింపుచేసి, సుమారు 27 కోట్ల విలువచేసే యంత్రాల తయారు చేయవచ్చు. గత సంవత్సరంలో 14 కోట్ల విలువచేసే యంత్రాలుమాత్రమే తయారు అయ్యాయి.

కేంద్ర ప్రభుత్వ ఉక్కు, భారీపరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ ఈ సాయంత్రం "ఇంజనీరింగ్ పరిశ్రమలు" అన్న విషయమై ఢిల్లీనుంచి రేడియోలో ప్రసంగిస్తూ ఈ సంగతి తెల్పారు.

యంత్రాలను తయారుచేసే పరిశ్రమలను అభివృద్ధి పరచినట్లయితే మనం ఎదుర్కొంటున్న విదేశీద్రవ్యం చిక్కులకు దీర్ఘకాలిక పరిష్కారం సమకూరగలదనీ, రకరకాల యంత్రాల తయారీకి ఇనుపకే చెక్కుచర్యలు తీసుకొనటం జరిగిందనీ ఆయన చెప్పారు.

ప్రస్తుతం మన దేశం పన్నుమిల్లు యంత్రాలనే కాక రు 6 కోట్ల 43 లక్షలు విలువచేసే చక్కెర మిల్లు యంత్రాలు, రు 2 కోట్ల 67 లక్షల విలువచేసే రసాయనిక, ఫార్మస్యూటికల్ యంత్రాలు, రు 1 కోటి 65 లక్షలు విలువచేసే చేయూకు ప్రెసింగ్ యంత్రాలు, రు 2 కోట్ల 62 లక్షలు విలువచేసే పారిశ్రామిక బాయిలర్లు, రు 1 కోటి 42 లక్షలు విలువచేసే వ్యవసాయ యంత్రాలు, రు 71 లక్షల విలువచేసే సిమెంట్ యంత్రాలు తయారు చేస్తున్నదని ఉపమంత్రి వివరించారు.

చక్కెర మిల్లులకు సంబంధించినంత వరకూ ఏటా 14 కొత్తమిల్లులు నెలకొల్పడానికి కావలసిన యంత్రాలను తయారు చేయగల సదుపాయాలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయని ఆయన తెల్పారు.

తాడేపల్లిగూడెంలో సతీహిత సమితివారి శారదా గ్రంథాలయ ఆవరణలో కొత్తగా నిర్మించిన పార్కుకు, బాలానంద సంఘానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సంక్షేమసంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ఎ. శ్యామలాదేవి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీమతి దారా సీతామహాలక్ష్మి అధ్యక్షత వహించారు. సమితి కార్యదర్శి శ్రీమతి లక్ష్మీనరసమ్మగారు కూడా ఈ చిత్రంలో వున్నారు.

జాతీయ మహాసభ్యులకు కాంగ్రెసు సభ్యత్వం

శ్రీ సంజీవయ్య వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య కాంగ్రెసు నిబంధనల క్రింద అఖిల జమ్మూ, కాశ్మీర్ జాతీయ మహాసభ సభ్యులు భారత జాతీయకాంగ్రెసు సభ్యులు గావడానికి అభ్యంతరము లేదని నేడు చెప్పారు.

శ్రీ బక్షీగులాం మహమ్మద్‌ను కాంగ్రెసు ప్రాథమిక సభ్యుడు, క్రియాశీలక సభ్యులుగా మోదు అవుటకుఅనుమతిస్తూ కార్యవర్గము చేసిన నిర్ణయాన్ని ఉదహరించి "జమ్మూ, కాశ్మీర్ జాతీయ మహాసభ సభ్యులు కావాలనుకుంటే ఏ ప్రదేశ్ కాంగ్రెసుక్రింద అయినా భారత జాతీయకాంగ్రెసు సభ్యులుగా చేరవచ్చని" కార్యవర్గం అభిప్రాయ పడుతున్నట్లు శ్రీ సంజీవయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

జమ్మూ, కాశ్మీరులో భారత జాతీయ కాంగ్రెసు శాఖను ప్రారంభించే విషయాన్ని, కాంగ్రెసు సభ్యులను చేర్చే విషయాన్ని కార్యవర్గము చర్చించింది. జమ్మూ, కాశ్మీర్ జాతీయ మహాసభ మిత్రసంస్థ అయినందువల్ల జాతీయకాంగ్రెసు లక్ష్యాలకు దాని లక్ష్యాలకు తేడా లేనందువల్ల జమ్మూ కాశ్మీరులో కాంగ్రెసు విభాగమును ప్రారంభించవలసిన అవసరంలేదని భావించబడింది. కాంగ్రెసులో క్రియాశీలక సభ్యులవుటకు రెండు సంవత్సరాలు ప్రాథమికసభ్యులుగా వుండాలనే నిబంధనకుండి శ్రీ బక్షీగులాం మహమ్మద్‌ను మినహాయించారు.

బెర్క్లీ సింగ్, పశ్చిమ పర్జీనియా అక్టోబర్ 13: 2063 వ సంవత్సరంలో వుండగల అమెరికా ప్రజలకు బీటిల్స్ ప్రధాని శ్రీ మాక్మిలన్ యిచ్చిన సందేశ మొకటి నిన్న నిచ్చట ఒక పేటిలోవుంచి భూస్థాపితం చేశారు.

రాష్ట్రవార్తలు

తెలుగులో పిల్లల సాహిత్యం

పుట్టపర్తి, పాలా వెంకట సుబ్బయ్యగార్ల సేవ

కడప, అక్టోబరు 9: బాల బాలికల సాహిత్యాభిరాష కలిగించడానికి శ్రీయుతులు పుట్టపర్తి నారాయణాచార్యులు, పాలా వెంకట సుబ్బయ్యగారలు వ్రాసిన "ఆంధ్రుల చరిత్ర", "విజ్ఞాన దీపిక" అన్న గ్రంథాలను జిల్లా కలెక్టర్ శ్రీ వి. సుందరేశన్ నిన్న సాయంత్రం ఇక్కడ ఆవిష్కరించారు.

జిల్లా స్థానిక గ్రంథాలయ వ్యవస్థ ఆధ్వర్యాన ఈ సందర్భంలో రామకృష్ణ సమాజ మందిరంలో బహిరంగ సభ జరిగింది. జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు. గ్రంథాలయ వ్యవస్థ కార్యదర్శి శ్రీ జి. వెంకటసుబ్బయ్య రచయితలకు స్వాగతం చెబుతూ, ఈ గ్రంథాలను రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో వెలువరించటం జరిగిందనీ, జిల్లా సానిక గ్రంథాలయ వ్యవస్థకు ఇలాంటి గ్రంథాల ప్రచురణకుగాను రు. 2250 ఇచ్చిందనీ తెల్పారు. శ్రీయుతులు నారాయణదాచార్యులు, పాలా వెంకటసుబ్బయ్య సుప్రసిద్ధులనీ, తెలుగు భాషా సాహిత్యాలకు వారు అపారమైన సేవ చేశారనీ ప్రస్తుతించారు.

గ్రంథాలయ వ్యవస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. రంగనాథం రచయితలకు, గ్రంథాలకు చక్కని బొమ్మలువేసి ఇచ్చిన శ్రీయుతులు పురుషోత్తం వాట్కిన్స్, పాలా వెంకట నారాయణ గారలు జరీ అంచు కండువాలు సమర్పించి సత్కరించారు.

బ్రహ్మానందరెడ్డికి పౌరసన్మానం

శ్రీకాకుళం పురపాలక సంఘం విజ్ఞప్తి

(స్వకీయ విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి శ్రీకాకుళం పురపాలక సంఘం వారు నిన్న పౌరసన్మానం జరిపారు.

పురపాలకసంఘం తరఫున సన్మానపత్రాన్ని చైర్మన్ డా. ఎల్. సూర్యలింగం సమర్పిస్తూ, శ్రీ కాకుళానికి బి. ఇడి. కళాశాలను మంజూరు చేయవలసినదిగాను, మున్సిపాలిటీని ప్రథమ శ్రేణి ఈన్సిపాలిటీగా మార్చవలసిందిగాను, మురుగు ఏటిపారుదల పథకాన్ని మంజూరు చేయవలసినదిగాను, శ్రీకాకుళం మీదుగా కళింగపట్నంనుండి పార్వతీపురానికి రైలుమార్గము వేయించవలసిందిగాను, కళింగపట్నం రేవును ఓడలరాకపోకలకు వీలుగా అభివృద్ధిచేయవలసినదిగాను, పారిశ్రామికవాడలో లేకపోతే శీఘ్రసహాయంతో విదేశ ఒక భారీపరిశ్రమను శ్రీకాకుళంలో నెలకొల్పవలసిందిగాను జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడవలసిందిగాను విజ్ఞప్తిచేశారు. నాగావళినదినుండి రక్షణగా శ్రీకాకుళానికి గోడ నిర్మాణానికి మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతను వెల్లడించారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ చైర్మన్‌ను, కౌన్సిల్‌ను అభినందిస్తూ జనాభా దృష్ట్యా శ్రీ కాకుళం జిల్లా రాష్ట్రమంతలో మూడవదనీ, జిల్లా కేంద్రమైన శ్రీ కాకుళానికి వాటర్ వర్క్సుకు పథకాలకుగాను రు 20-25 లక్షలు లభించిందని, అన్నిటికీ ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గనుక త్వరలోనే అన్నిటి నిర్మాణము పూర్తవుతుందని అన్నారు. ప్రకాశం ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని అభివర్ణించారు. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారము, ఎరువుల కర్మాగారము నెలకొల్పబడుతాయనీ, రాష్ట్రము పారిశ్రామికంగాను బాగా అభివృద్ధి చెందుతుందని అశిస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శ్రీ కాకుళంజిల్లాలో ఆక్కడక్కడా కొద్దిమంతాలు వ్నాయని మంత్రి అంగీకరించారు.

ఆనకట్టలు నిర్మించడముద్వారాను, మంచి పరిశ్రమలు నెలకొల్పడముద్వారాను వసతులు చేస్తున్నందున ఈ ఏడాది విద్యుకుగాను యిచ్చే గ్రాంటు లనివేయబడినవని ఆర్థికమంత్రి చెప్పారు.

శ్రీ ఎ. వి. హనుమంతరావు వందన సమర్పణచేశారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బొబ్బిలి, పార్వతీపురం మీదుగా విశాఖపట్నం నుండి ఇక్కడికి వచ్చారు. శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు శ్రీ కీర్తి చంద్రదేవ్, శ్రీ కొత్తపల్లి పున్నయ్య (ఎం. ఎల్. ఎ.) గార్లు మంత్రివెంట వున్నారు.

మంత్రి ఇచ్చటకు రాగానే గుబరాతిపేటలో వారికి శ్రీ అంధవరపు తిమ్మయ్య (ఎం. ఎల్. ఎం), మున్సిపల్ చైర్మన్ డా. లోకనాథం సూర్యలింగమ్ స్వాగతం చెప్పారు.

స్థానిక లింక్ టాకీసులో డా. సూర్యలింగమ్ మంత్రికిలేసిటేషనిందుచేశారు. జిల్లాపరిషత్ వసతి భవన్‌లో నేటి ఉదయం శ్రీ అంధవరపు తిమ్మయ్య (ఎం. ఎల్. ఎ) మంత్రికి అల్పాహార విందుచేశారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తి, శ్రీ తవిటయ్యను మంత్రి అభినందించారు.

వ్యభిచారిణులకు జరిమానాలు

కాకినాడ, అక్టోబరు 10: కాకినాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కృష్ణకుమార్, పట్టణ సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ సి. వెంకటరావు, వారి సిబ్బందితో 4 వ తేదీ రాత్రి అకస్మాత్తుగా దాడులు జరిపి 23 గురు వ్యభిచారిణులను అదుపులోనికి తీసుకొని వారిపై ఎడిషనల్ మున్సిఫ్ మేజస్ట్రేటు కోర్టులో కేసులుపెట్టారు. వ్యభిచారిణులకు ఒక్కొక్కరికి రూ 25 లు చొప్పున జుల్మానాలు విధించబడినవి.

బందరు, అక్టోబర్ 13: ఇండియన్ ఆయిల్ కంపెనీకి చెందిన పెట్రోల్ బంకు మొదటి పని (రాష్ట్ర రోగ్యశాఖ మంత్రి శ్రీ కె. శివారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కాకర్ల శివరామకృష్ణప్రసాదరావు స్వాగతం చెప్పారు.

పాక్-భారత్‌ల మధ్య సాన్నిహిత్యసాధన

కొత్త హైకమిషనర్ హామీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: పాకిస్తాన్ హైకమిషనర్‌గా నియుక్తుడయిన శ్రీ ఎం. అర్షాద్ హుస్సేన్ ఇవ్వాళ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను సందర్శించి తమ నియామక పత్రాలను సమర్పించారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ ఉభయ దేశాల మధ్య సంబంధాలు స్నేహయుతంగా, సన్నిహితంగా సుహృద్భావ సహితంగా కూడా ఉండవలసిన అవసరం చాలా వున్నదనీ, కాని ఇప్పుడు అని అట్లా లేకపోవడం విచారకరమనీ, ప్రతిబంధకంగా వున్నవాటిని తొలగించేందుకు తోడ్పడే సావకాశాలను అన్వేషించటమే తమ పనిగా వుండగలదనీ ఆయన అన్నారు.

భారత్ పాకిస్తాన్లు కేవలం ఇరుగు పొరుగు దేశాలు మాత్రమే కాదు. ఈ రెండు దేశాల ప్రజలది బహుకాలంపాటు ఒకేచరిత్ర, ఇటీవలి కాలంలో వారు సమష్టిగా స్వాతంత్ర్య పోరాటం జరిపారు ఉభయ కూభాషాసాన్నిహిత్యాలు కూడా వున్నాయి. అని శ్రీ హుస్సేన్ అన్నారు.

రాష్ట్రపతి ఆయనకు స్వాగతం చెబుతూ పరస్పర గౌరవం, అవగాహన, ఇచ్చి పుచ్చుకొనే ధోరణివల్ల ఉభయదేశాల సంబంధాలను ఆదర్శవంతమైన మబ్బులను తొలగగొట్టటం మన పనుత్నంగా వుండాలన్నారు.

ఉభయదేశాలూ అనుబంధిస్తున్న సన్నిహిత సంబంధాలను గురించి, జాతి, భాష, సంస్కృతి, చరిత్రగురించి, మీరు ప్రస్తావించారు. మనం శాశ్వత స్నేహాన్ని నెలకొల్పుకొనేందుకు అవిచ్ఛిన్నమయిన ఆ సంబంధాలు ఆధారం కలగవు. అని రాష్ట్రపతి అన్నారు.

'వలస సమస్య'

కరాచీ, అక్టోబరు 10: 'అస్సాం, త్రిపురలనుంచి ముస్లిములను తూర్పుపాకిస్తానుకు నెళ్ళగొట్టటం' గురించి ఉభయదేశాలమధ్య మంత్రులస్థాయిలో చర్చలు జరగాలని పాకిస్తాను భారతదేశాన్ని కోరింది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి ముస్లిములు క్రమంగా అస్సాము, త్రిపుర మొదలైన ప్రదేశాలకు భారత ప్రాంతాలలోకి 'వలస' వస్తున్నారనీ, అది అయా రాష్ట్రాలలో ఒక పెద్ద సమస్యగా పరిణమిస్తోందనీ, దీనిని పరిష్కరించు కోవటానికి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరగటం మంచిదని తాము సూచించిన పాకిస్తాన్ ప్రశ్న చూపటం లేదని భారతప్రభుత్వం సెప్టెంబర్ 2-న వ్రాసిన జాబుకు ఇది జవాబు. ముందు ఉద్యోగుల స్థాయిలో చర్చలు జరగాలని భారతదేశం సూచించిందనీ, మంత్రులస్థాయిలో అయితేనే ఫలితం వుంటుందని గతానుభవం చెపుతోందనీ కూడా పాకిస్తాన్ తెలియజేసింది.

సర్దార్ స్వరణ్ సింగ్ సంప్రతింపులలో పాల్గొనటానికి ఇదివరలో చెప్పిన అభ్యంతరం ఇప్పుడు లేదనికూడా పాకిస్తాన్ ఈ లేఖలో సూచించింది.

పాక్ విమానాలచే భారత హద్దు ఉల్లంఘన

7 వారాల్లో ఆరవసారి

ఢాకాకు త్రిపురానిరసన:

న్యూఢిల్లీ, అక్టోబరు 13: క్రిందటి గురువారంనాడు రెండు పాకిస్తానీ విమానాలు బెల్లోనియాసబ్ డివిజన్‌లో భారత అంతర్గిక్షాన్ని ఉల్లంఘించటం అంగర్తలకు అందిన అధికారవర్తమానాన్నిబట్టి తెలియవచ్చింది.

ఈ అతిక్రమణపై త్రిపుర ప్రభుత్వం, తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలిపినట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ విమానాలు భారత అంతరిక్షాన్ని యిట్లా ఉల్లంఘించటం, గత ఏడువారాల్లోను ఆరవసారి.

చర్చకు పాక్ వైముఖ్యం

కరాచీ, అక్టోబర్ 9: అస్సాం, త్రిపుర లోనికి న్యాయవిరుద్ధంగా ప్రవేశించిన తూర్పు పాకిస్తాన్ ప్రజల సమస్యనిమిత్తమై అధికారులస్థాయిలో చర్చలుజరుపుకుందామని భారత్ చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ మరొకసారి తోసిపుచ్చింది.

మంత్రిస్థాయి సంప్రతింపులు జరగాలనే తన పాత ప్రతిపాదనను పాకిస్తాన్ పునరుద్ఘాటించింది.

గాంధీజయంతి వారోత్సవాలు

కాకినాడ, అక్టోబరు 10: గాంధీజయంతుత్సవవార సంబంధంగా, కాకినాడ మ్యునిసిపల్ కౌన్సిలరు శ్రీ గంగాబత్తుల సత్యనారాయణ నాయకత్వాన, శ్రమదాన పారిశుధ్య కార్యక్రమాలు, నిర్వహించబడినవి. బహిరంగ సభలు జరిగినవి. మ్యునిసిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు తల్లాప్రగడ జగన్నాథరావు కోటి పల్లి సత్యనారాయణ. జ్యోతుల అప్పారావు గార్లు పాల్గొన్నారు. (స్వ. వి.)

సేల్సు రిప్రెసెంటేటివ్ కావలెను

గ్రీసెసే మరియు లుబ్. ఆయిల్సు లకు ఆకర్షణీయమైన షరతులపై ఆర్డర్లు తేగల సేల్సు రిప్రెసెంటేటివ్ కావలెను. స్థానిక వలుకుబడి వివరములు తెలుపుచూ వ్రాయండి:

PETRO-TEX CHEMICAL CORP.,
206, Samuel St.,
Bombay—3.

మోటారు వ్యాడుకదార్లు

ఎల్లప్పుడు వాడేవి

KAP AUTO-PARTS

అన్ని పెద్ద దుకాణాలలో లభించును:
నిర్మించువారు: ఫేన్సీ కార్పొరేషన్ లిమిటెడ్, 16, అభోలా స్ట్రీట్, బొంబాయి-12.
టోకు వ్యాపారులు: ఎంబ్రాయిడరీ మార్ట్, ఎమ్. జె. మార్కెట్, బొంబాయి-2.

విద్యుత్ పరికరములతో సుఖమయ జీవనము గడపండి!



బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
45-47, వీర్ నరిమాన్ రోడ్, బొంబాయి-1.

దగ్గును దూరం చేసుకొనండి

సేవించండి

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

— కేవలం నివారణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, అనేక తరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి, ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
2. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయుతిత్తులను శుభ్రపరుస్తాయి.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు అనిజలవణముల నష్టమును భర్తీచేస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు [ప్రాజెక్టు విభాగము]

శ్రీశైలము ప్రాజెక్టు — శ్రీశైలము

టెండరు నోటీసు నెం. 12/63-64

ఈ క్రింద నుదహరించిన పనులకు సీలుచేసిన టెండర్లు, యల్. యస్. ఫారములో శ్రీశైలం ప్రాజెక్టు సూపరింటెండింగు యింజనీరువారికి, శ్రీశైలములోని వారి ఆఫీసు నందు తే 19-11-63 ది సాయంత్రము 4-00 గంటల వరకు తీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రథమ ధరావతు సొమ్ము	అదనపు ధరావతు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు, సేల్సు టాక్సులోసహా	పని కాలము
		రు.	రు.	రు.	
1.	శ్రీశైలం డాముకు ఈ క్రింది బ్లాకులలోపునాదులుత్రవ్వుట బ్లాకు నెం. 5 బ్లాకు నెం. 6	12,000	12,000	51-00	6 నెలలు
2.	బ్లాకు నెం. 7	24,000	24,000	51-00	18 నెలలు
3	శ్రీశైలం ప్రాజెక్టు పవర్ హౌస్‌కు బ్లాకు నెం. 7 కు ఎదురుగా పునాదులు త్రవ్వుట	10.000	10,000	51-00	18 నెలలు

టెండరు ఫారములు కొరకు అప్లికేషనులు సూపరింటెండింగు యింజనీరువారికి వర్సనల్ అసిస్టెంటువారికి పంపవలెను.

పైన చెప్పిన రీతిగా టెండరు డాక్యుమెంట్ల ఖరీదును మార్కాపురం సబ్ ట్రెజరీలో "P. W. III other remittances" భారా క్రింద కన్‌స్ట్రక్షను డివిజను వెంకటగిరి ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి, పేర కట్టి, నదరు చలానాను గాని, లేక పై ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి పేర మార్కాపురం స్టేట్ బ్యాంకుపై బ్యాంకు డ్రాఫ్టునుగాని పొందిటెండరు ఫారములు దరఖాస్తులో పంపవలెను.

శ్రీశైలము ప్రాజెక్టు వర్కులు
శ్రీశైలము, 6-10-63

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగు యింజనీరు.

Printed and Published for Nageswara Rao Estates (Private Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad42703.